# TAM పత్రిక

JANUARY 2017 VOLUME: 1 ISSUE: 7

## నూతన సంవత్సర - సంక్రాంతి శుభాకాంక్షలతో



వివాహేతరం

ఏమో..గుర్రం ఎగరావచ్చు

పుట్టినరోజు


అంతః స్వరం

అమెరికా బిచ్చగాడు

## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

www.tamaryland.org

# ADVISORY BOARD


Dr. Yadla Hema Prasad


Dr. Narisetti Innaiah


Mr. J Subbarayudu


Smt. Rajashree Pakala


Mr. Meer Abdullah

# BOARD OF DIRECTORS


Venkat Yarram - Chairman


Suresh Geda


Archana Kathi


Sri Chaparala - Secretary


Ramki Komakula


Venkat Naraharisetty


Suma Donga


Jgadish Ganapathinedi

# EXECUTIVE COMMITTEE


Subbu Sista - President


Srinivas Kukatla
Founder/Previous President


Anitha Muthoju
Vice President


Srini Samineni
Convener


Murali Batchu
General Secretary


Venkat Kukatla
Jt. Secretary


Srini Dama
Treasurer


Kiran Velivelli
Jt. Treasurer

# TAM పత్రిక

## ప్రత్యేక సంచిక - 2016

ప్రధాన సంపాదకులు

Editor in Chief

**రాజశేఖర్ చెరుకూరి**

సహాయ సంపాదకులు

Associate Editor

**స్వాతి రంగ**

నిర్వాహక సంపాదకులు

**శ్రీనివాసరావు దామా**

The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.

TAM Patrika
Telugu Association of Maryland
Phone: 410-562-1874
tampatrika@tamaryland.org

## ... విషయ సూచిక ...


| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 4 |
| సంపాదకీయం | 5 |
| TAM దసరా దీపావళి | 6 |
| పుట్టినరోజు (కథ) | 13 |
| వివాహేతరం (కథ) | 16 |
| అంతః స్వరం (కథ) | 20 |
| బహుమస్తు..బహమాస్ | 27 |
| ఏమో..గుర్రం ఎగరావచ్చు (కథ) | 32 |
| TAM ZION క్రిస్మస్ వేడుకలు | 36 |
| TAM వంటిల్లు (కాజు కత్లి) | 41 |
| అమెరికా బిచ్చగాడు (కథ) | 45 |
| నల్లధనం తెల్లబోయిందా (కవిత) | 47 |
| TAM Crossword | 48 |

**Subbu Sista**
President
**Srinivas Kukatla**
Founder/Previous President
**Anitha Muthoju**
Vice President
**Srinivas Samineni**
Convener
**Murali Batchu**
General Secretary
**Venkat Kukatla**
Jt. Secretary
**Srinivas Dama**
Treasurer
**Kiran Velivelli**
Jt. Treasurer
**Rajasekhar Cherukuri**
Chair - TAM Patrika
**G. Rakesh Madhav**
Chair - Cultural
**Rajasekhar Yaramala**
Chair - By-Laws
**Bhagath Yarlagadda**
Chair - Food Committee
**Kondal Nookala**
Chair - Community Services
**Srujana Nadella**
Chair - Decoration/Stage
**Kalyani SunkiReddy**
Chair - Event Management
**Kotla Tippareddy**
Chair - Sports
**Vamshi Reddy Ingu**
Chair - Public Relations
**Vijay Aluru**
Chair - Awards Committee
**Prasad Cherekar**
Chair - Social Media
**Kiran Talluri**
Chair - Election Committee
**Sujatha**
Chair - Holiday Camp
**Janaki**
Chair - Immigration
**Sombabu Mullapudi**
Chair - Membership
**Udaya Mugada**
Chair - Publicity/Marketing

# Telugu Association of Maryland

## మేరీలాండ్ తెలుగు సంఘం

## అధ్యక్షుని సందేశం



"ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని ... నిలుపరా నీ జాతి నిండు గౌరవమును.." అన్న గురజాడ వారి అక్షర లక్షలను స్ఫూర్తిగా తీసుకుని వివిధ రంగాల్లో మేరీలాండ్ లో స్థిరపడిన తెలుగు వారందరికీ అండదండగా నిలిచి రాబోయే రోజుల్లో TAM నిర్వహించబోయే సాంస్కృతిక, క్రీడ మరియు వినోదపరమైన కార్యక్రమాలకు తెలుగు వారందరూ ప్రాంతీయ విభేదాలకు అతీతంగా, తెలుగు జాతి ఐక్యతే ప్రధాన ధ్యేయంగా తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

TAM సంస్థకు సారథ్యం వహించే అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మా TAM మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉప్పెనలాంటి ఉత్సాహంతో ఉద్యమమై నడిచే మా TAM సభ్యుల సహాయ సహకారాలతో, ధృఢమైన ఆత్మ విశ్వాసంతో, అత్యంత విధేయతతో, నా తోటి కార్య నిర్వాహక సభ్యులతో ఈ సంస్థని ముందుకు తీసుకెళ్ళటానికి మనసా వాచా కట్టుబడి పనిచేస్తానని వాగ్దానం చేస్తున్నాను. చేయి చేయి కలిపి, తెలుగు ప్రజలకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యం గా కల TAM ప్రణాళిక దిశగా ఒక్కొక అడుగు ముందుకు వేస్తాము. ఈ కార్య సాధనలో నేను, నా తోటి సభ్యులు అత్యంత పారదర్శకంగా పనిచేస్తామని, సంఘులోని వారందరికీ జవాబుదారీగా వ్యవహరిస్తామని మనస్ఫూర్థిగా తెలియజేస్తున్నాను. తెలుగుదనాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడానికి, TAM సంస్థని మరింత ముందుకు తీసుకెళ్ళే సదుద్దేశంతో స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా మేరీలాండ్ తెలుగు మిత్రులకు ఆహ్వానం పలుకుతున్నాను.

తెలుగు సాంస్కృతిక సంస్థ కున్న అనుబంధాన్ని మరియు నా శక్తి సామర్ధ్యాలను దృష్టిలో పెట్టుకుని నాకు అందించిన ఈ బాధ్యతను అందరూ మెచ్చేలా సమర్ధవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తూ, మీ సూచనలతో తెలుగు వారి ఆశయాలకు మెరుగులు దిద్ది, తెలుగు వారందరినీ ఒక వసుధైక కుటుంబంగా నిలపడానికి, TAM సంస్థను మరింత పటిష్ట పరచడానికి మీ సహాయ సహకారాలు ఆశిస్తున్నాను..

కదలి రండి, కలిసి రండి TAM ఆశయ సాధనలో భాగం కండి !! జై భారత్ !!



మీ భవదీయుడు..సుబ్బు శిష్ఠ

President - మేరీలాండ్ తెలుగు సంఘం

# సంపాదకీయం



## రచ్చ గెలిచి ... ఇంట "గేలి.. ఛీ"

"ఏమోయ్...అలా బజారుకి వెళ్ళి వస్తా..." అన్నాడు భర్త !....."అలాగేనండీ..." అంది భార్య !

ఇది మన తాతల తండ్రుల కాలం నుండి వింటున్న, అలవాటైన డైలాగే..

మరి ఇప్పుడెలా ఉంది పరిస్థితి ?

"హలో సామ్యూ....ఈ రోజు సాయంత్రం కొంచం లేట్...." అని ఫోన్ లో ఏదో చెప్పబోయాడు భర్త ! "దభాలున కాల్ కట్ చేసింది భార్య"

ఇదీ లేటెస్ట్ ఇళ్ళల్లో ట్రెండ్ ...

మరి తేడా ఎక్కడ ఉంది? పరిస్తితులు మారినంత త్వరగా మగవారి మనస్తత్వాలు మారడం లేదు పాపం.

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మ, అత్త, మామ, పిన్ని, బాబాయి ఇలాంటి కారెక్టర్లు చాలా ఉండేవి...ఇప్పుడు కేవలం టీవీ సీరియల్స్ లో మాత్రమే కనపడుతున్నాయి. మిగిలినవన్నీ "ఆంటీ" "అంకుల్" గా మారిపోయి చిన్నాభిన్నమయ్యాయి. పిల్లల సంరక్షణ ఒకప్పుడు ఇంతమంది మధ్య ఉండేది. కానీ ఇప్పుడు పొద్దుటి నుండి రాత్రి దాకా పిల్లలకు తల్లిదండ్రుల మొహాలే ఎక్కువగా కనిపిస్తాయి. మంచి అయినా చెడు అయినా వారే నేర్పాలి.

అమ్మాయిలు అమ్మ, భార్య, కోడలు, కూతురు వంటి బాధ్యతల్లో తలమునకలుగా ఉండేవారు ఒకప్పుడు. ఇప్పటికీ, ఎప్పటికీ "అమ్మ" బాధ్యతల నుండి తప్పించుకోలేకపోయినా...కొన్ని పాత్రలకు మాత్రం చాలా వరకు దూరమయ్యారు. ఒకప్పుడు ఈ పాత్రలన్నింటినీ నిర్వహించినప్పటికీ "అమ్మ" పాత్రకు మాత్రం ఇతర కుటుంబ సభ్యుల సహకారం ఉండేది. అందుకే గంపెడు సంసారం గుంభనంగా సాగిపోయేది.

ఇప్పుడు స్త్రీలు ఇంటికే పరిమితం కాదు...మంత్రులయ్యారు, ముఖ్యమంత్రులయ్యారు, ప్రధాన మంత్రులయ్యారు, ఇంకా మాట్లాడితే రాష్ట్రపతులు కూడా అయ్యారు. ఇంక ఉద్యోగాల సంగతి సరే సరి. మగ వారికి ఎక్కడా తీసిపోవడం లేదు.

నేటి పురుషుడు, "నాటి పడతి" అయిన అమ్మలోని సర్దుకుపోయే తత్వం..."నేటి యువతి" అయిన భార్యలోని అభ్యుదయ భావల సూత్రం .... నడుమ మానసిక సంఘర్షణకి గురవుతున్నాడు. నేను "ఈ పనులే" చేస్తా..అని గిరి గీసుకుంటే ఇక కుదరదు. మగ వారు తమ ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో, ఇతర సాంఘిక వ్యాపకాల్లో ఎలా విజయవంతమవ్వాలని కోరుకుంటున్నారో స్త్రీలు కూడా అలాగే ఆలోచిస్తున్నారు. బయట వ్యవహారాలు తాము మాత్రమే చెయ్యగలం అనుకునే మగవారు కొంతమంది మెల్లగా మారుతున్నా...ఇంకా చాలా శాతం మంది ఆ ఆలోచనల నుండి బయట పడలేక పోతున్నారు.

ఇన్నాళ్ళుగా బయటి తిరుగుళ్ళకి బహానా గా ఎన్నో కథలు చెప్పే మగవారు...కుటుంబ మర్యాద యొక్క భారం అంతా తమ మీదే ఉంది అనే అపోహ నుండి ఎంత త్వరగా బయటపడితే మంచిది. బయటి వ్యవహారాలు కొంత తగ్గించుకుని ఇంటి వ్యవహారాలు, పిల్లల బాధ్యతలు సరిదిద్దటంలో తగిన పాత్ర నిర్వహించి ఆ తరువాత రచ్చబండ వ్యవహారాల్లో తలమునకలయితే మంచిది. లేక పోతే మొత్తానికే మునకే. ఈ అవగాహన ఏర్పడక చాలా మంది విడాకుల వరకూ దారి తీస్తున్నారు. వ్యాపారాల్లో, ఉద్యోగాల్లో విజయం సాధించినా..పిల్లలను సరైన దారిలో పెట్టలేని నాడు ఆ ఆనందం శాశ్వతం కాదు. అసలు ప్రతి మగవాడూ ముందు తమ కుటుంబాన్ని సరిగా చూసుకోగలిగితే తదనుగుణంగా లోకకళ్యాణం సాధించినట్లే. లేకపోతే రచ్చ గెలిచినా...ఇంట గేలి, ఛీత్కారాలు తప్పవు.

మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

# పరిమళించిన తెలుగుదనం !! TAM దసరా దీపావళి మహోత్సవం !!

చిట్టి చిన్నారుల ఆట పాటలు, నవ యువత నాట్యాలు ఒక వైపు..

బాహుబలి తో "బహు భళి" అనిపించుకున్న ప్రఖ్యాత గాయనీ గాయకులు రేవంత్, దామిని లు ఆలపించిన సుస్వరాలు మరో వైపు ..

"రస్నా పాప" సింహాద్రి భామ అంకిత ఇచ్చిన కైపు....చిలక పలుకుల లాస్య వ్యాఖ్యానం చెరో వైపు ...

నోరూరించే తెలుగింటి రుచుల ఘుమఘుమలు ఇంకొక వైపు..

ఇలా నవంబర్ 19 న మేరీలాండ్ లోని High Point హైస్కూల్ లో అంబరాన్నంటే విధంగా సాగాయి "2016 TAM దసరా దీపావళి" సంబరాలు.

క్యాలెండర్ ప్రకారం దసరా దీపావళి సంబరాలు ఆనాటికి ముగిసినా...మేరీలాండ్‌లో మహోత్సవాలకి మాత్రం తెర లేచింది. తేదీల వారీగా అందరూ ఇండ్లలో పండుగ జరుపుకున్నా..మనిషి సంఘ జీవి అనే నానుడిని నిజం చేస్తూ అందరూ ఒక నీడన చేరి పండుగను ఉత్సవంలా జరుపుకోవడం కొంతయినా మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెస్తుంది. ఇవే చేయని నాడు ఈనాటి చిన్నారులకు తెలుగింటి సంప్రదాయాలు పుస్తకాల్లో చదివినా అన్వయించుకోలేని ప్రమాదం ఏర్పడుతుంది.

హోరెత్తిన వాయుదేవుడు, జోరెత్తిన వరుణదేవుడు, ఎముకలు కొరికిన చలి ఇవన్నీ TAM సభ్యుల, శ్రేయోభిలాషుల ప్రేమకు దాసోహం అన్నాయి. మేరీలాండ్ వాయిస్, చాయిస్ TAM మాత్రమే అనే విధంగా దాదాపుగా 1000 మందికి పైగా విచ్చేసి ఎప్పటిలాగే తెలుగు మిత్రులందరూ తమ ప్రేమాభిమానాలు చాటి చెప్పారు.

పారడైజ్ ఇండియన్ కుజీన్ వారి సౌజన్యంతో కాజాలు, కజ్జికాయలు, హల్వా, పొంగలి, పులిహోర, ఉలవ చారు, మునక్కాయ జీడి పప్పు, గోంగూర పచ్చడి, కమ్మటి పెరుగు, నెయ్యి, రసం మొదలగు అచ్చ తెలుగు పిండి వంటలతో విందు భోజనం అందరికీ చిన్ననాటి పండుగను జ్ఞప్తికి తెచ్చాయి.

ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ప్రఖ్యాత యాంకర్ లాస్య తన మాటలతోనే కాక.. చిన్నారులు, యువతీ యువకులతో కలిసి హుషారుగా నాట్యం చేసి అలరించింది.




TAM అధ్యక్షులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, మరియు కార్య నిర్వాహక సభ్యులు

TAM అధ్యక్షుడు మరియు ముఖ్య వ్యవస్థాపకుడు అయిన శ్రీనివాస్ కూకట్ల నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సుబ్బు శిస్ట ని మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను సభకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కూకట్ల మాట్లాడుతూ స్నేహశీలి సుబ్బు శిస్ట ఆధ్వర్యంలో TAM మరింత ముందుకు దూసుకెళ్ళాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమానికి దాదాపు నెల రోజులుగా ఎంతో శ్రమించిన TAM బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు, TAM నిర్వాహక బృందానికి, వాలంటీర్లకు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. సుబ్బు శిస్ట మాట్లాడుతూ శ్రీనివాస్ కూకట్ల అకుంఠిత దీక్షతో, TAM సభ్యుల సహకారంతో మేరీలాండ్‌లో TAM స్థాయిని పెంచారని, తాను సయితం శాయశక్తులా TAM అభివృద్ధికి సభ్యుల సహకారంతో మరింత కృషి చేస్తానని వాగ్దానం చేశారు. ఈ వేడుకలు ముగిసిన మరునాటి నుండి సుబ్బు శిస్ట TAM అధ్యక్షునిగా సంవత్సరం పాటు సేవలు అందిస్తారు.

TAM సలహా మండలి సభ్యులు డాక్టర్ శ్రీ యడ్ల హేమప్రసాద్ గారి చేతుల మీదగా TAM పత్రిక 2016 ప్రత్యేక సంచిక ఆవిష్కరించడం జరిగింది. అనంతరం TAM వెన్నంటి నిలిచి ఎల్లప్పుడూ అన్ని కార్యక్రమాలకు సహకారం అందించే దాతలకు జ్ఞాపికలు అందజేయడం జరిగింది. అతిథులను ఉత్సాహపరిచే విధంగా “NRI Desi Charms” పోర్టల్, “SS Events”, మహేష్ నెలకుడితి, మరియు TAM వారు బంగారు నాణేలను, “Vedic Spa” వారు గిఫ్ట్ వోచర్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి కార్యక్రమాల మధ్యలో అందజేశారు.

భోజనానంతరం మొదలైన శ్రవణానందకరమైన సంగీత కార్యక్రమంలో భక్తి పాటలు, మెలోడీలతో మొదలై ఫాస్ట్ బీట్ గీతాలతో కుర్రకారునే కాక పెద్దలను సైతం మరో లోకానికి తీసుకెళ్ళాయి. గాయనీ గాయకులు రేవంత్ మరియు దామిని కలిసి ప్రేక్షకుల్లోకి వెళ్ళి పెద్దలను సయితం పాలుపంపుకునేలా చేసి వారితో పాత సినిమా పాటలు పాడించి అలరించారు. దాదాపు మూడు గంటల పాటు సాగిన ఆ సంగీత మహోత్సవం చివరిగా జణగణమణ గీతాలాపనతో ముగిసింది.




నూతన అధ్యక్షుడు సుబ్బు శిస్ట ను సభకు పరిచయం చేస్తున్న TAM తొలి అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు శ్రీనివాస్ కూకట్ల




డా || శ్రీ యడ్ల హేమ ప్రసాద్ గారి చేతుల మీదుగా **TAM పత్రిక 2016** ప్రత్యేక సంచిక ఆవిష్కరణ




TAM స్పాన్సర్లు



సింగర్ దామిని



సింగర్ రేవంత్



సభకు హాజరైన జన సందోహం





SS ఈవెంట్స్ వారి సభాలంకరణ




యాంకర్ లాస్య




హీరోయిన్ అంజలి (రస్నా బేబి)


Telugu Association of Maryland
మేరీలాండ్ తెలుగు సంఘం



# Our Proud Sponsors

Paradise
Indian Cuisine

*Where Flavors Come First !*

*Phone us @ (410) 594 9600*

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com

issi

CMMI LEVEL 3

ISO 9001:2008

ISO 27001 Certified

## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# పుట్టినరోజు



- సృజన పోపూరి

ఉదయం 8:50 గంటలు..
బిలబిల మని పిల్లలు వస్తున్నారు..
అది మండల హెడ్ క్వార్టర్ లోని మా స్కూలు. విశాలమైన స్కూలు ప్రాంగణం..
రెండు ఎత్తైన బాదం చెట్లు 5 అడుగుల దూరంలో ఒక దానితో ఒకటి పెనవేసుకుని ఎండ దూరకుండా నీడనిస్తున్నాయి. దాని క్రింద ఒక టేబులు చుట్టూ కుర్చీలు.
ఇదే నా సింహాసనం. ఒక వైపు కుర్చీలో కూర్చుని స్కూలుకి వచ్చేపోయ్యే వారంతా దృష్టిలో పడే విధంగా నా టేబులు అమర్చుకున్నా.

టీచర్లు ఒకరి తర్వాత ఒకరు రాసాగారు. 9 గంటలకు గంట మోగింది. డ్రం బీట్ మొదలయ్యింది. పిల్లలు వరుసగా అసెంబ్లీకి దారిపట్టారు.
స్కూల్ లీడర్, డిప్యూటి స్కూల్ లీడర్ అసెంబ్లీ కండక్ట్ చేస్తున్నారు.
"వందేమాతరం" ఆలపించడం పూర్తి అయ్యింది.
"ఓం సహనాభవతు" అయ్యింది.
"ఇండియా ఈజ్ మై కంట్రీ" అయ్యింది.

ఇంక ఆ రోజు బర్త్ డే బేబీస్ అందరూ డయాస్ ఎక్కి నుంచున్నారు..
"హాపీ బర్త్ డే టూ యూ" పిల్లలు కోరస్ గా పాడుతున్నారు..
అసెంబ్లీలో ప్రిన్సిపాల్ నుంచునే స్థలంలో నుంచుని ఒకసారి ఆ రోజు బర్త్ డే జరుపుకునే స్టూడెంట్స్ ని చూశా.
కొత్త దుస్తుల్లో కొత్త ఆశలతో మెరిసే కళ్ళ తో ఆనందంగా అందరినీ చూస్తున్నారు...

నలుగురు వరుసగా నుంచున్నారు. ఒక్కడు మాత్రం కొత్త దుస్తులు కాకుండా రోజూ వేసుకునే స్కూల్ యూనిఫాం వేసుకుని నుంచున్నాడు. కనీసం తలస్నానం చేసిన దాఖలాలు కూడా కనపడలేదు. దూరంలో ఉన్న ఒక పల్లె నుండి వస్తాడు ఆ పిల్లవాడు. మూడవ తరగతి చదువుతున్నాడు. కిరణ్ వాడి పేరు.

రోజుకు ఇద్దరన్నా పుట్టినరోజు జరుపుకునే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాల మాది. ఈ రోజు నలుగురు ఉన్నారు. ఒక్కొక్క రోజు 6-7 మంది కూడా ఉంటారు. అటువంటి రోజుల్లో SPLకి తడుముకోకుండా వీరందరి పేర్లు చదవడం సవాలే.

బర్త్ డే విషెస్ చెప్పడం అయిపోయి అసెంబ్లీ దిస్పర్స్ అయ్యి మళ్ళీ లైన్లో క్లాసులకు పిల్లలు దారి పట్టారు. గొడవ సద్దుమణిగి ఎవరి క్లాసులో వారు పాఠాలు వినడంలో మునిగిపోయారు. కొంతసేపటికి ఇద్దరు బర్త్ డే స్టూడెంట్స్ వచ్చి చాక్లెట్లు పంచారు. ఇంత పెద్ద స్కూల్లో ఉన్న 30 క్లాస్ రూంస్ లో చాక్లెట్లు పంచి వారి క్లాసులకు వెళ్ళేటప్పటికి ఒక అవరు అయిపోతుంది. కానీ ఆ రోజు వాళ్ళలో ఏదో తెలియని ఆనందం ప్రస్ఫుటమౌతుంది. చిన్ని చిన్ని ఈ ఆనందాలు వారి తరువాత ప్రణాళికల్ని ప్రభావితం చేస్తాయని అనిపించి పెద్దగా అభ్యంతరం చెప్పము. నా ఆలోచనల్లో ఉండగానే మూడవ బర్త్ డే బోయ్ వచ్చి చాక్లెట్లు ఇచ్చి నా బ్లెస్సింగ్స్ తీసుకుని వెళ్ళాడు.

ఆ రోజు లీవ్ లో ఉన్న టీచర్స్ ని చూసుకుని వారి క్లాసులు మిగిలిన టీచర్స్ కి అడ్జస్ట్ చేసి ఆ రోజు నాకున్న క్లాసులు చూసుకున్నాను. నైంత్ క్లాస్ కి మూడవ అవర్ ఉంది. ఈ లోపు స్కూల్ చుట్టూ ఒక రౌండ్ వెయ్యడానికి బయలుదేరా. మూడవ తరగతి మూడు సెక్షన్లు వరుసగా ఉన్నాయి. వాటిని గమనిస్తూ సాగిన నాకు 'B' సెక్షన్లో కిరణ్ నుంచుని కనిపించాడు. ఈ రోజు వాడి బర్త్ డే కి క్లాస్ లో అందరూ వాడిని విష్ చేస్తున్నారు. టీచర్ వాడిని కొత్త బట్టలు వేసుకోలేదేమని అడుగుతున్నారు. సాయంత్రం వేసుకుంటానని చెప్పాడు వాడు. కొంతమంది పిల్లల తల్లిదండ్రులకు అన్ని రోజులూ సమానంగానే అనిపిస్తాయి. వారికి వారి పని-సంపాదన-ఇల్లు గడవడం.. వీటి చుట్టూనే జీవితం గడిచిపోతుంది. ఎక్కువగా వ్యవసాయం జీవనంగా ఉన్న తల్లిదండ్రులు ఈ విధంగా ఉంటారు. అందరూ కాదు కానీ కొందరు ఇలా ఉంటారు. కానీ పది మంది మధ్య తిరిగే పిల్లలకు ఒకళ్ళని చూసి ఒకరికి కొన్ని ఆశలు కలుగుతాయి. నా ఆలోచనల్లో ఉండగానే LKG దెగ్గరికి వచ్చాను.

టీచర్ క్లాస్ లో రైమ్స్ చెప్తున్నారు. పిల్లలు దాన్ని రిపీట్ చేస్తూ చేతులూ కాళ్ళూ దానికి తగ్గట్లు ఆడిస్తూ కోరస్ గా చెప్తున్నారు. కొంతమంది అత్యుత్సాహంగా, బిగ్గరగా చెప్తుంటే కొంత మంది అనాసక్తంగా చెప్తున్నారు. చేతిలో బర్త్ డే పిల్లలు ఇచ్చిన చాక్లెట్లు చూపించి మంచిగా చెప్పిన వారికి ఇస్తానని ఆశ చూయిస్తే అనాసక్తంగా ఉన్న పిల్లలు కూడా ఆసక్తితో చెప్పారు. చాక్లెట్స్ పంచేసి స్కూలు మధ్యలో ఖాళీ స్థలంలో మేము పెంచే రకరకాల పూలు, కూరగాయల మొక్కల్ని పరీక్షించి ఆఫీసుకొచ్చి క్లాస్ కి ప్రిపేర్ అవుతున్నా.

ఇంతలో ఇద్దరు ముగ్గురు తల్లిదండ్రులు ఫీజులు కట్టడానికి ఆఫీసుకి వచ్చారు. వారిలో కిరణ్ తండ్రి కూడా ఉన్నాడు. నేను చూడటం గమనించి దగ్గరికి వచ్చాడు. "మేడం, ఈ సంవత్సరం ఫీజు కట్టలేదని ఇంటికి కాగితం పంపారు...కట్టడానికి వచ్చాను" అన్నాడు.

స్కూల్ నడపడానికి మేము పడే సాదక బాధకాలు వివరించి, సకాలంలో ఫీజులు కట్టకపోతే మాకు ఉండే ఇబ్బందులు చెప్పాను. ఆయన తన పంట అమ్మలేదని..గిట్టుబాటు ధర లేని పరిస్థితని చెప్పి ఫీజు కట్టాడు.

ఎందుకో అడగాలనిపించి "మీ వాడి పుట్టినరోజు అనుకుంటాను" అని కదిలించాను. ఏమోనండి, వాడి పుట్టినరోజు నేను రాసుకోలేదు. మీ స్కూల్లో వేసిన తారీఖు నేను గుర్తు కూడా పెట్టుకోలేదన్నాడు. నేను పక్కనే ఉన్న అడ్మిషన్ రిజిస్టర్ చూసి చెక్ చేశాను. వాడి పుట్టిన రోజు ఆగష్టు 24 అని ఉంది. నేను విస్తుపోయా. కానీ ఎందుకో ఇంక అతన్ని ప్రశ్నించలేదు. అతను ఫీజు కట్టి వెళ్ళిపోయాడు. ఈ రోజు తేదీ డిసెంబరు 14. పిల్లలు రోజూ హాపీ బర్త్ డే పాడించుకోవడం ... ఆనందంగా చాక్లెట్లు పంచడం .. క్లాసులో పిల్లల మధ్య ఆ రోజు పుట్టిన రోజుగా జరుపుకోవడం తీరని కోరికలుగా మిగిలి.. వాడు ఈ రోజు దాన్ని తీర్చుకున్నాడని నాకు అర్థం అయ్యింది. నేను వాడిని పిలిచి క్యాంటీన్ నుండి తెప్పించిన చాక్లెట్ పాకెట్ ఒకటి వాడికిచ్చి క్లాస్ లో పంచమని చెప్పాను. నమ్మలేనట్లు చూశాడు.

వాడి అప్లికేషన్, అడ్మిషన్ రిజిస్టర్ తెప్పించాను. వాడినే చదవమన్నాను. చదివి .. డేట్ ఆఫ్ బర్త్ దగ్గర ఆగాడు. నా వైపు తప్పు చేసిన వాడిలా చూశాడు. ఫరవాలేదన్నట్లు వాడి భుజం చరిచాను. ఇక నుండి నీ పుట్టినరోజు ఆగష్టు 24. వచ్చే సంవత్సరం నుండి ఆ రోజు జరుపుకోమని చెప్పాను. సరేనని తలూపాడు. వాడిని క్లాస్ కి పంపి నేను తొమ్మిదవ తరగతి క్లాసులోకి వెళ్ళా.

# Our Proud Sponsors



- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com



SUBBARAYUDU JAKKAMPUDI

REALTOR® • BROKER

SUN PROPERTIES, INC.

(Licensed in Virginia and Maryland)

Phone: 301-258-9094

Cell: 301-919-2416

Fax: 240-823-1966

subbarayuduj@mris.com

www.jakkampudirealty.com

7425 NEEDWOOD ROAD

ROCKVILLE, MD 20855

# వివాహోతరం



- బిందు తాడివాక

"Hello This is Tim Porter, your new Manager...", శిరీషకు షేక్ హేండ్ ఇస్తూ చెప్పాడు, టిమ్ పోర్టర్. ఒక మేనేజర్ తన టీమ్ మెంబర్ క్యూబ్‌కి వచ్చి తనను తాను పరిచయం చేసుకోవడం కొత్తగా అనిపించింది, శిరీషకి. ఇంకొక విషయం కూడా ఆమెకి చాలా ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ అనిపించింది. టిమ్ పోర్టర్ అచ్చు టామ్ క్రూజ్‌లా ఉన్నాడు. టామ్ క్రూజ్ అంటే పడి చస్తుంది, శిరీష.

ఒకప్పుడు పవన్ కళ్యాణ్ అంటే కూడా ఇలాగే పడి చచ్చేది. శ్రీను అచ్చు పవన్ కళ్యాణ్‌లా ఉండేవాడు. అందుకే కాలేజ్ రోజుల్లో శ్రీనుకి దగ్గరయింది, శిరీష. కులాలు వేరవడం వల్ల వాళ్ళిద్దరిళ్లల్లోనూ పెళ్లికి ఒప్పుకోలేదు. ఈలోపు శ్రీనుకి అమెరికా అవకాశం వచ్చింది. శిరీష ఏమయినా పాత సినిమా హీరోయినా, శ్రీను విదేశాలకు వెళిపోతే, కన్నీళ్లతో ఎదురు చూడడానికి! శ్రీను వాళ్లింటికే వెళ్లి శ్రీనుని నిలదీసి అడిగింది, పెళ్లి చేసుకుంటావా ఛస్తావా అని! శ్రీను వాళ్లింట్లోవాళ్లు బెదిరిపోయి వీళ్ల పెళ్లి చేసేసారు.

టిమ్ పోర్టర్ రూపమే కాదు, పనితీరు కూడా గొప్పగానే ఉంది. ఆఫీసులో అందరూ టిమ్ పోర్టర్ గురించే మాట్లాడుతున్నారు. శిరీష కూడా మునుపటికంటే పని మీద ఎక్కువ శ్రద్ధ పెడుతోంది. టిమ్ పోర్టర్ ఏ పని ఇచ్చినా, ముందుగానే submit చేసేస్తోంది.

ఒకప్పుడు శ్రీను ఏ పని చెప్పినా, ఇలాగే తు.చ. తప్పకుండా చేసేసేది. ఎన్నో సేవలు చేసింది శిరీష శ్రీనుకి! కానీ శ్రీను ఎంత స్వార్థపరుడు! తన గురించి తానే తప్ప శిరీష గురించి పట్టించుకునేవాడు కాదు! శిరీషకి Macys లో బట్టలు కొనుక్కోవాలని ఉండేది. శ్రీను ఆమెను వాల్‌మార్ట్‌కి తీసుకెళ్లేవాడు. శిరీషకి starbucks లో కాఫీ తాగాలని ఉండేది. శ్రీను ఇంట్లో ఆమెతోనే కాఫీ పెట్టించి, తనే ముందు తాగేవాడు. కూరగాయలు సైతం, వంటలు ముందు గానే ప్లాన్ చేసుకుని తీసుకోవాలనేవాడు. ఒక్క కూరగాయ కుళ్లినా వీరంగం వేసేవాడు. "డాలరే కదా అనుకోకూడదు, ఇదే డాలర్‌కి ఇండియాలో బిరియానీ తినొచ్చు", అనేవాడు. విసిగిపోయింది శిరీష. శ్రీను ఇంత పిసినారని, ఇంత స్వార్థపరుడనీ తనకి కాలేజ్ రోజుల్లో తెలీనే తెలీదు! తను ఇలాగే ఇంట్లో కూర్చుని శ్రీనుకి సేవలు చేస్తూ ఉండిపోయిందంటే తన ఖరీదైన కోర్కెలు కాదు కదా, తన చిన్న చిన్న కోర్కెలు కూడా తీర్చుకోలేదని ఆమెకి అర్థమయింది. అందుకే పట్టుదలతో ప్రయత్నించి ఉద్యోగం తెచ్చుకుంది. ఆ తర్వాత ఇద్దరు పిల్లలు పుట్టినా, పని చేయడం మానలేదు శిరీష.

కానీ ఇంతకుముందు ఏ మేనేజర్‌కీ ఇంత శ్రద్ధగా ఆమె పని చేసి పెట్టలేదు. ఆ విషయం ఆమెకు అర్థమవుతూనే ఉంది. బాగా పని చేస్తే, ఆఫీసులో గొప్ప పేరు వస్తే, మంచిదే కదా అనుకుంది. అయినా, టిమ్ పోర్టర్ అంటే ఆఫీసులో తనొక్కదానికే కాదు, అందరికీ ఇష్టమే!

శ్రీను అంటే కూడా ఇలాగే అందరికీ చాలా ఇష్టం. కానీ శిరీషకే, కొద్ది కొద్దిగా అతనంటే ప్రేమ తగ్గిపోయింది. పిల్లలు పుట్టిన తర్వాత శిరీషకి ఇంట్లో పని బాగా ఎక్కువయింది. శ్రీనుకేమో ఖర్చులెక్కువయ్యాయి. ఆమె అతనికి డాలరియ్యదు. అతనేమో ఆమెకి సాయం చెయ్యడు. శ్రీను ఆఫీసు నుంచి ఇంటికొచ్చి ఇక రిలాక్సయ్యేవాడు. అదే ఆఫీసు నుంచి ఇంటికొచ్చిన శిరీష చంటిపిల్లలతో సతమతమయ్యేది. ఇంటి ఖర్చులకి డబ్బులివ్వమని శ్రీను ఆమెను కుదిరినప్పుడల్లా వేధించేవాడు. పనిలో తనకి సాయం చెయ్యట్లేదని వీలున్నప్పుడల్లా ఆమె శ్రీనుని దెప్పిపొడిచేది.

శ్రీను కూడా బాగా విసిగిపోయాడు. తను మగవాడు! వంట వండి గిన్నెలు కడగడం, పిల్లల చీమిడి తుడిచి డైపర్లు మార్చడం, ఇవన్నీ తను చేస్తాడా ఏంటి! శిరీష తను సంపాదించే డబ్బులతో తనక్కావల్సినవన్నీ విచ్చలవిడిగా కొనుక్కుని, మిగతా డబ్బులతో పొలాలు స్థలాలు కూడబెట్టుకుని, తనకంటే ఎక్కువ ఆస్తిపరురాలైపోయింది. ఇంటి ఖర్చులు పంచుకోమని అడగడంలో తప్పేంటి? ఎవరి వాదన వారిది, ఎవరి వేదన వారిది! వారి పోట్లాటలు మాత్రం పెరిగి పెరిగీ, మెల్లగా మాటలు తగ్గిపోయాయి.

ఆ రోజు టిమ్ పోర్టర్ ఆఫీసుకి రాలేదు. శిరీషకు గుండెల్లో రాయి పడింది. Viral fever అట. మళ్లీ ఆఫీసుకి ఎప్పుడొస్తాడో ఏమో! శిరీషకి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఇదేమిటిది? తనెందుకు ఇంతలా బాధపడిపోతోంది? ఎప్పుడే మేనేజర్ రాకపోయినా ఎగిరి గంతేసి పండగ చేసుకునేది, ఇప్పుడెందుకిలా అయిపోతోంది? టిమ్ పోర్టర్ రాలేదనే బాధ, అతను రానందుకు తను బాధపడుతున్నాననే బాధ, రెండూ కలిసి, ఆమె తట్టుకోలేకపోయింది.. రెస్ట్‌రూమ్‌కి వెళ్లి వెక్కి వెక్కి ఏడ్చింది. భగవంతుడా, తనకీ దుస్థితి ఎలా దాపురించింది? ఈ టిమ్ పోర్టర్ తన మనసులోకి ఎప్పుడు ప్రవేశించాడు?! తను శ్రీనునే ప్రేమిస్తూ ఉండి వుంటే తనకిప్పుడీగతి పట్టేది కాదు కదా!! అయినా తను శ్రీనుకి కావాలని దూరమయిందా ఏంటి? అది అలా జరిగిపోయిందంతే! అప్పట్లో జాబ్‌మార్కెట్ బాగా లేక శ్రీను కొత్త ప్రాజెక్ట్ తక్కువ జీతానికే ఒప్పుకోవాల్సి వచ్చింది. అందుకే ఆ రోజు చాలా అసంతృప్తిగా ఉన్నాడు..

"ఇంటి ఖర్చులకి సగం డబ్బులివ్వు." కోపంగా అన్నాడు శ్రీను.

"నేనివ్వను. ఏం ఎందుకివ్వాలి? నీ భార్యాబిడ్డలని పోషించే బాధ్యత నీకు లేదా??" అంతే కోపంగా జవాబిచ్చింది శిరీష.

"నువ్వు కూడా సంపాదిస్తున్నప్పుడు, నువ్వు కూడా ఖర్చులు పంచుకోవాలి!"

"నేను సంపాదిస్తున్నది, నువ్వు నాకు కావల్సినవేవీ కొనిపెట్టవు కాబట్టి. నన్ను విసిగించకు. నేనెప్పటికీ నీకు నా డబ్బులివ్వను."

"ఏం? ఎందుకివ్వవు? ఎలా ఇవ్వవో నేనూ చూస్తాను!"

"ఏం చూస్తావు? నాకు ఇంటి పనులలో సహాయం చేయడం మానేస్తావా? లేక పిల్లల విషయంలో సాయం చేయడం మానేస్తావా? నువ్వు ఏమైనా బాధ్యత తీసుకుంటున్నావా అసలు? నీవల్ల నాకేం ఉపయోగముంది? ఏం చేస్తున్నావు నువ్వు నాకసలు??" రెట్టించి అడిగింది శిరీష.

"నేను నీతో పడుకోవట్లా?!" కసిగా గొణుక్కున్నాడు శ్రీను.

"ఏమన్నావ్!" శిరీష ఊగిపోయింది.

అనకూడని మాట నోరు దాటిపోయిందని వెంటనే గ్రహించుకున్నాడు శ్రీను. కానీ ఇప్పుడిక చెయ్యగలిగింది ఏమీ లేదు. శిరీషకామాట వినపడిపోయింది.

"నేనేమన్లేదు." తలొంచుకుని బయటకు వెళ్లబోయాడు.

"నీ బెడ్రూంలో నువ్వే ఉండు, ఇకనుంచి." ఆమె సర్రున బయటకు వెళ్లిపోయింది.

ఆరోజు నుంచీ భార్యాభర్తలిద్దరూ ఒకే ఇంట్లో ఉన్నా వేరు వేరుగా బ్రతుకుతున్నారు. ఇప్పటికి మూడేళ్లయింది. ఒకరి గదిలో ఒకరుండరు. ఒకరి మనసులో ఒకరు లేరు.

టిమ్ పోర్టర్ ఆఫీసులో చేరినప్పటి నుంచీ శిరీష శ్రీను పై ఎక్కువ చిరాకుపడుతోంది. శ్రీనుకి ఇదంతా ఏమీ తెలీదు. ఎప్పుడూ ఉండేదే కదా, అనుకున్నాడు. శిరీషకు మాత్రం తను ఒక పద్మవ్యూహంలో చిక్కుకుపోయినట్లు అనిపిస్తోంది. ఆమె మనసు ఆమె మాట వినటం లేదు. ప్రతి రోజూ టిమ్ పోర్టర్ రాకకై ఆమె మనసు ఎదురుచూస్తోంది. అతనితో మాట్లాడుతుంటే ఆమె హృదయం ఉప్పొంగిపోతోంది. అతను రాకపోతే ఆమె గుండె పిండవుతోంది. ఒకప్పుడు ఇవే భావాలు శ్రీనుపై కలిగినప్పుడు, అతన్ని పెళ్లి చేసుకుంది. ఇప్పుడేం చేస్తుంది? టిమ్ పోర్టర్‌కి భార్య, నలుగురు పిల్లలు! ఛీ, ఛీ, ఏమాలోచిస్తుంది తను?! ఎంత దిగజారిపోయింది తను?! తన భావాలను టిమ్ పోర్టర్ పసిగడితే ఇంకేమయినా ఉందా! తన పరువుంటుందా?!

ఈ ఆపద నుంచి బయటపడే మార్గం కనిపించట్లేదు, శిరీషకి. టిమ్ పోర్టర్‌ని కలవడం, అతనితో మాట్లాడ్డం తగ్గించుకోవాలనుకుంది కానీ, ఒకే ఆఫీసులో ఉన్నప్పుడు కలిసి పని చెయ్యక తప్పదు కదా! పోనీ తను ఈ ఆఫీసులో పని మానేస్తే?

ఇంటికొచ్చి శ్రీనుని చూస్తుంటే శిరీషకి జాలి కలుగుతోంది! ఏమాటకామాటే చెప్పాలి, శ్రీను అచ్చంగా శ్రీరామచంద్రుడే!

ఆఫీసులో రిలీజ్ పనులు నడుస్తున్నాయి. ఆ పని వత్తిడి వల్ల శిరీషకి ఇంకేమీ ఆలోచించే తీరిక లేకపోయింది. రిలీజ్ పూర్తయిన రెండో రోజున తన కొలీగ్ హడావిడిగా వచ్చి చెప్పాడు,

"శిరీష! టిమ్ పోర్టర్ జాబ్ మానేసి వెళిపోతున్నాడు!"

"ఏం, ఎందుకు?!!" కంగారుగా అడిగింది శిరీష.

"రిలీజ్ సమయంలోని Extra hoursని Client approve చెయ్యలేదు. వాళ్లకిక తనవసరం లేదనుకుని టిమ్ పోర్టర్ వెళ్లిపోతున్నాడు."

శిరీష కిటికీ దగ్గరకి పరుగెత్తింది. పార్కింగ్ లాట్ వైపు చూసింది. టిమ్ పోర్టర్ నడుచుకుంటూ తన కార్ దగ్గరికి వెళుతున్నాడు. ఆమె కళ్లు జలపాతాలయ్యాయి. ఇవే ఆఖరి చూపులు... తన అనురాగానికి ఇది అంతం. అతనికి తెలియని తన అనురాగం... టిమ్ పోర్టర్ కార్ రివర్సు చేసుకుని వెళ్లిపోయాడు. తను ఎప్పుడైనా తదేకంగా అతని కళ్లల్లోకి చూసి మాట్లాడినప్పుడు, అతను గ్రహించుకుని ఉండడా?! హు... ఇప్పుడిక అది అప్రస్తుతం. శిరీష నవ్వుకుంది. మరలా ఏడ్చుకుంది. అంత వేదనలోనూ, ఆమె గుండెలమీంచి దిగిపోయిన పెద్ద బరువు ఆమెకు ఉపశమనం కలిగిస్తూనే ఉంది. అప్పుడే ఆమె ఒక నిశ్చయానికి వచ్చింది.

కొన్ని నెలలు గడిచాయి. శిరీషకి ఆఫీసులో అంతా ఇదివరకట్లా అయిపోయింది. ఇప్పుడిక ఆమె ప్రశాంతంగా పని చేసుకుంటోంది. ఇంట్లో శ్రీనుపై చిర్రుబుర్రులాడడం తగ్గించింది. కుదిరితే అప్పుడప్పుడు కొంచెం ప్రేమగా కూడా మాట్లాడుతోంది.. శ్రీనుకి ఆమె ప్రవర్తన అర్థం కాలేదు. ఈ ప్రశాంతత వెనకాల ఏమి తుఫాను ఉందో అని భయపడుతున్నాడు.

ఆరోజు వాళ్ల పన్నెండవ పెళ్లిరోజు. గత కొన్నేళ్లుగా లేనిది, శిరీష ఆ రోజు పాయసం వండింది. శ్రీను బెట్టు చేసినా, గుడికి లాక్కుపోయింది. ఏమిటో ఈ వింత, అన్నిటికీ మానసికంగా సిద్ధమైపోయాడు శ్రీను. పిల్లలు నిద్రపోయాక, శ్రీను గదికి వెళ్లింది శిరీష. ఆశ్చర్యపోయి నోరెళ్లబెట్టాడు, శ్రీను. "నన్ను ఇంటి ఖర్చులకి డబ్బులడక్కు, నేనివ్వను!" శ్రీనుని మీదకి లాక్కుంటూ చెప్పింది. ఉక్కిరిబిక్కిరవ్వడం శ్రీను వంతయ్యింది.

- అంతర్వాహిని

# Our Proud Sponsors

UNiFY Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**

4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

4A Consulting
Business and IT Solutions

- ✓ Program/Project Management
- ✓ SupportData Management (Governance & Architecture)
- ✓ Enterprise/Solutions Architecture
- ✓ Support Proposal Development
  Staff Augmentation
- ✓ Product Development

4A Consulting, LLC
3312 Hibiscus Ct., Ellicott City, MD 21043
Phone: (304) 610-2077 Fax: (410) 750-3828
Email: contact@4a-consulting.com
http://www.4a-consulting.com

# అంతః స్వరం



- రాజశేఖర్ చెరుకూరి

మా రాంబాబు గాడి పెళ్ళి కుదిరింది. మొత్తానికి మా ఇంజినీరింగ్ బ్యాచ్‌లో ఎవడికి ముందు పెళ్ళి అవుతుందా అనుకున్నాం. ఎటునుండి చూసినా రాంబాబు గాడికి అందరికంటే ముందు అవుతుందని ఎవరూ ఊహించలేదు. కానీ వాడికి ఒక అందమైన మరదలు ఉందని...అల్రెడీ మైండ్‌లో ఎప్పుడో వాడూ, వాడి ఇంట్లో వాళ్ళు ఫిక్స్ అయిపొయ్యారని ఏనాడూ చెప్పలేదు. చెబితే ఎక్కడ ఫొటోలు చూపించమని ఏడిపిస్తామో అని భయపడి ఉండొచ్చు వెధవ. అసలే మా బ్యాచ్‌లో పెద్ద మాస్ గాళ్ళు ఉన్నారు. మొత్తానికి వాడి పెళ్ళి డేట్ ఫిక్స్ అవ్వగానే ప్రదీప్ అనబడే నేను, మా కళ్యాణ్ గాడు రెండు రోజుల ముందే జ్వరం తెచ్చేసుకుని మా సాఫ్ట్‌వేర్ కొలువులకి సిక్ లీవ్ పెట్టి ఇలా వాళ్ళ ఊరు రామాపురంలో వాలిపోయాం. ఇంకొంత మంది వస్తాం అన్నారు కానీ లాస్ట్ మినిట్ లో హాండ్ ఇచ్చారు.

రామాపురం టౌనుకి తక్కువ పల్లెటూరికి ఎక్కువ అన్నట్లు ఉంది. బస్సు దిగిగానే పెళ్ళి కొడుకు తరఫు వారు పంపిన కారులో వస్తుంటే చాలా భవంతులు కనపడ్డాయి. ఊర్లో చాలా మంది భూస్వాములు ఉన్నట్లున్నారు. పెళ్ళి కూతురు, పెళ్ళి కొడుకు ఇళ్ళ మధ్య ఒకటే ఇల్లు అడ్డం. అది కూడా మా పెళ్ళికొడుకు రాంబాబు వాళ్ళ పెదనాన్న గారి ఇల్లే. రాంబాబు వాళ్ళ పెద్దమ్మ కూతురు డెలివరీకి అందరూ అమెరికా వెళ్ళారంట. ఇల్లు ఖాళీగా ఉండటంతో మాకు అందులోనే బస ఏర్పాటు చేశారు. అదొక రెండంతస్తుల ఇల్లు. ఇంటి ముందు చాలా ఖాళీ స్థలం, పూల మొక్కలతో ఎంతో గొప్పగా ఉంది. మమ్మల్ని దించేసి వచ్చిన కారు వెళ్ళి పోయింది. మా అవసరాలు చూడటానికి మాకు బాబ్జి అనే ఒక బుడంకాయని తగిలించారు. మాటల్లో తెలిసింది వాడు మా రాంబాబు కి అన్న కొడుకని. వచ్చీ రావడంతోనే మా లగేజీ పడేసి మా రాంబాబు గాడి గురించి ఆరా తీశాం. రాంబాబుది పక్కన ఇల్లే అని చెప్పాడు బాబ్జి. వెంటనే పక్కింటికి వెళ్ళాం రాంబాబు ని ఆటపట్టించడానికి.

చాలా వినయంగా వెళ్ళి "రాంబాబు ఉన్నాడాండి" అని అడిగాం వాళ్ళ ఇంట్లో. రాంబాబు వాళ్ళ అమ్మగారు మా వైపు చూసి చిరునవ్వు నవ్వి "ప్రయాణం బాగా జరిగిందా బాబు అని కుశల ప్రశ్నలు అడిగి, పైన రూములో ఉన్నాడు వెళ్ళండి బాబు" అని చూపించారు. పైన ఒకటే పెద్ద రూము లాగా ఉంది. వెళ్ళి తలుపు తట్టగానే రాంబాబు గాడు నిద్ర మొహం వేసుకుని తలుపు తీశాడు. “ఏంట్రా, మధ్యాన్నం మూడు అయ్యింది. ఇంకా నిద్రపోతున్నావా?” అన్నాను. నిన్నంతా విజయవాడలో బట్టల షాపింగ్ చేసి రాత్రి ట్రయిన్ కి బయల్దేరి వచ్చే సరికి తెల్లరింది రా. ఇదిగో అప్పుడు పడుకోవడమే. ఇంకా రెండు రోజుల్లోనే పెళ్ళి కదా...నిద్ర సరిగా లేకపోతే కష్టం అని నిద్ర పొమ్మన్నారు రా ఇంట్లో... అని ఒక వైపు రాంబాబు చెప్తుండగానే కళ్యాణ్ గాడు పక్కనే షాపింగ్ బట్టల్లోంచి షేర్వాణీ తీసి అద్దంలో చూసుకుంటున్నాడు. "అరేయ్ రాంబాబు, నీ పెళ్ళిలో నేను ఈ షేర్వాణి వేసుకుంటాను రా...." అన్నాడు. దానికి కంగారు పడ్డ రాంబాబు, “ఒరేయ్ కళ్యాణ్...అది నా తలంబ్రాలకు ముందు వేసుకునే డ్రెస్సు రా.." అన్నాడు భయపడుతూ. కిసుక్కున నవ్వాడు కళ్యాణ్.. “వీడు మారలేదు రా” అని గట్టిగా నవ్వుతూ నా వైపు చూశాడు. ఊరికే తనని భయపెట్టడానికి అన్నాడని రాంబాబు కి అర్థం అయ్యి ఊపిరి పీల్చుకున్నాడు..". ఈ కళ్యాణ్ గాడు ఎప్పుడూ అంతే...కాస్త అమాయకంగా కనిపిస్తే ఆడేసుకుంటాడు. ఇంకా నిద్ర మొహంతో ఉన్న రాంబాబు ని కాసేపు పడుకోనిద్దాం అనుకుని కళ్యాణ్, నేను మాకు ఇచ్చిన విడిది ఇంటికి చేరుకున్నాం.

ఆ రోజు గురువారం. శనివారం సాయంత్రం పెళ్ళి. ఈ లోపల ఊళ్ళో ఒక రౌండ్ వేద్దాం అని అనిపించి ..లాలిపాప్ చీకుతున్న బాబ్జి గాడిని అడిగాం..."ఈ ఊళ్ళో ఏముంటాయి రా చూడటానికి" అని.. వాడు దీనికోసమే ఎదురు చూస్తున్నట్లు ఉన్నాడు. "ఈ ఊళ్ళో చూడటానికి సినిమా థియేటర్ తప్ప యేమీ ఉండదు" అన్నాడు. చక్కగా పల్లెటూరు వచ్చాం కదా..పచ్చని పంట పొలాలు చూద్దాం అనే ఆలోచన వచ్చింది. అదే విషయం బాబ్జీ గాడికి చెప్పగానే వాడికి నీరసం వచ్చినట్లు కనిపించినా ఇక తప్పదన్నట్లు డ్రైవర్ని పిలుచుకొచ్చాడు. కారు ఎక్కి అందరం కాసేపు అలా తోటల దగ్గర విహరించాం. చల్లగా నిమిరిన పిల్ల గాలులకు మనసు ఆహ్లాదపడి “సిటీల్లో ఇవన్నీ ఎంత మిస్ అవుతున్నామో కదా” అన్నాను కళ్యాణ్‌తో. వాడు ఇవేమీ పట్టనట్లు అక్కడ పని చేసే వారిని అడిగి లేత కొబ్బరి బోండాలు, తాటి ముంజలు వలిపిస్తున్నాడు. అక్కడ కొంత సేపు గడిపి మళ్ళీ మా విడిది ఇంటికి వచ్చాం.

"కాసేపు పడుకోండి .. నేను సాయంత్రం వచ్చాక సినిమాకి వెళ్దాం" అని చెప్పాడు బాబ్జి గాడు. వాడిని చూస్తే చిన్నప్పుడు చుట్టాలెప్పుడొస్తారా...వాళ్ళని మొహమాట పెట్టేసి సినిమాకు ఎప్పుడు తీసుకెళ్తామా అని ఆశపడే నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి నవ్వుకున్నాను. కాసేపు నిద్ర పొయ్యి లేచే సరికి మాకు అరిసెలు, బొబ్బట్లు, జంతికలతో ఫలహారం సిద్ధంగా ఉంది. మధ్యాహ్నం తిన్నదే ఇంకా అరగలేదు....అప్పుడేనా అనిపించినా...నోరూరించే ఆ పదార్థాలను చూసి ఇంక ఉండబట్టలేక తినేశాం. తిన్నాక అనిపించింది ...కనీసం రేపు ప్రొద్దున్న దాకా పొట్టకి ఇంకేమీ అవసరం లేదని. కళ్యాణ్ గాడిని చూస్తే...వాడిది అదే పరిస్థితి అన్నట్లు ఉంది. అందుకే ముందు జాగ్రత్తగా బాబ్జి గాడి చేత ఇంటికి సందేశం పంపాము. రాత్రికి ఏమీ అవసరం లేదు అని. వాడు తిరిగొచ్చాక వాడితో కలిసి నేను, కళ్యాణ్ అందరం సినిమాకి వెళ్ళి వచ్చాం. బాబ్జి గాడికి బాగా నిద్ర వచ్చినట్లు ఉంది.. కారు దిగగానే గుడ్ నైట్ చెప్పేసి వెళ్ళిపొయ్యాడు.

మేము డ్రైవర్ ని పంపేసి ఇంటి ప్రాంగణంలోకి అడుగుపెట్టామో లేదో హడావిడిగా ఏవో శబ్దాలు వినిపించాయి. ఖాళీగా ఉండాల్సిన ఇంట్లో ఈ హడావిడి ఏమిటా అని చూశాం. కొంత మంది అమ్మాయిలు కనిపించారు. ఒక నలుగురు దాకా ఉన్నారు. ఏదో లగేజీ పైకి తీసుకెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు. కాలేజీ స్టూడెంట్స్ లా ఉన్నారు. "అసలు సినిమా ఇప్పుడే మొదలయినట్లు ఉంది రా.." అన్నాడు కళ్యాణ్ గాడు వాళ్ళని చూసి. నోరుమూయ్యి అని సైగ చేశాను వాడిని చూసి.. వాళ్ళు వీడి మాటలు ఎక్కడ వింటారో అని. వీడి గొణుగుడికి ఒక అమ్మాయి తల తిప్పి మా వైపు చూసి ప్రశ్నార్థకం గా ముఖం పెట్టింది.. వీళ్ళు ఎవరా అన్నట్లు. అలా చూడాల్సింది మేము కదా అని నాకు అనిపించినా...అమ్మాయిల ముందు పెద్దగా నోరు పెగలక "ఎక్స్క్యూజ్ మీ, ఐ యాం ప్రదీప్. మీరెవరో తెలుసుకోవచ్చా" అని అడిగాను. "ఐ యాం శ్రావ్య" మేము అందరం "శారద ఫ్రెండ్స్" అని చెప్పింది ఆ అమ్మాయి. మేము ఇద్దరం మొహమొహాలు చూసుకుని "శారద ఎవరు" అని అడిగాం. ఇంకొక అమ్మాయి రెండడుగులు ముందుకు వేసి ఎగాదిగా చూసింది మా వైపు. "బేసిక్స్ తెలియకుండా అవుటాఫ్ సిలబస్ క్వశ్చన్స్ కి ఆన్సర్ అడిగే ఫేసూ మీరూను.." అన్నట్లు ఉంది ఆ చూపు. ఈ సారి మా కళ్యాణ్ గాడు కూడా మాట్లాడలేదు. "ఇంతకీ మీరెవరండి" అని అడిగింది ఇంకొక అమ్మాయి. ఆ అమ్మాయి మాటల్లో గౌరవం చూస్తుంటే వెటకారం రంగరించినట్లు గా ఉంది.

"మేము పెళ్ళి కొడుకు రాంబాబు ఫ్రెండ్స్...విడిది ఇంట్లో కింద ఉంటున్నాం.." చెప్పాడు కాస్త గర్వంగా కళ్యాణ్ గాడు.
"మీకు కార్డ్ ఇచ్చారా..ఊరికే తెలుసుకుని వచ్చేశారా" శ్రావ్య అడిగింది కొంటెగా
"నువ్వు ఊరుకో శ్రావ్యా...శారద అంటే పెళ్ళికూతురి పేరండి..." మెల్లగా అంది ఒక గొంతు వెనక నుంచి.
ఈ సమూహానికి.. ఆ స్వరానికీ మ్యాచింగ్ కుదరలేదనిపించి ఎవరా అని మసక మసకగా ఉన్న వెనక వైపు చూశాను.
అంత చీకట్లో కూడా కనిపించే తెల్లటి వర్చస్సుతో ఒక అందమైన అమ్మాయి.
"మీ పేరేంటండి..." అచేతనంగా అడిగేశాను.
"ప్రవల్లిక.." చెప్పింది ఆమె.

ఇంతలో పక్కనున్న ఇంకో అమ్మాయి "మేము...పెళ్ళి కూతురు ఫ్రెండ్స్..అందరం ఒకే కాలేజీలో ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాం..మేము ఇదే ఇంట్లో పైన విడిది చేయబోతున్నాం..గుడ్ నైట్" అని చెప్పి ఇంతకు మించి చెప్పడానికి ఏమీ లేదన్నట్లు అందరూ పైకి వెళ్ళిపోయారు. మా కళ్యాణ్ గాడు నోరు తెరుచుకుని చూస్తూనే ఉన్నాడు.

మెల్లగా తెలవారుతుంది. శుక్రవారం...దూరంగా మసీదు నుంచి అనుకుంటా..."అల్లాహో అక్బరల్లా..." అని ముస్లిం సోదరుల ప్రార్ధన వినిపిస్తోంది.

స్నానం చేసి వచ్చాను. ఎందుకో వద్దు వద్దు అనుకున్నా రాత్రి చూసిన ప్రవల్లిక అనే అమ్మాయి తెగ గుర్తుకు వస్తుంది. ఆమె పక్కన ఉన్న అమ్మాయిలకు ..ఆమెకు చాలా తేడా కనిపించింది. ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ అంటే నాకు తనకి ఒక మూడు నాలుగేళ్ళు అన్నా గాప్ ఉంటుంది.

"ఇంతకీ తను ఇవన్నీ ఎందుకు ఆలోచిస్తున్నాడు?".. తలుచుకుంటేనే ఆశ్చర్యం వేసి సిగ్గనిపించింది.

ఈ ఆలోచనల మధ్యలో కళ్యాణ్ గాడు ఇంకా పడుకోవడం చూసి వాడిని లేపే కార్యక్రమంలో పడ్డాను. ఇంతలో పెళ్ళి వారు టిఫినీలు, కాఫీలు సిద్ధం చేసి పంపినట్లున్నారు. బాబ్జి గాడు మాకు ఒక పెద్ద హాట్ కారియర్ తీసుకొచ్చి ఇచ్చి వెళ్ళాడు. వాడు ఇంకా నిద్ర మొహం లోనే ఉన్నాడు. నాకు ఏదో సందేహం వచ్చి అడిగాను "మరి పైన వాళ్ళకి తీసుకు రాలేదా" అని. "వాళ్ళు మా ఇంటికి వచ్చి తింటారని అమ్మ చెప్పింది" అని ఆవులిస్తూ వెళ్ళిపొయ్యాడు బాబ్జీ. "ఒహో" అన్నాను ఏమనాలో తెలియక. అదీ మంచిదేలే...పక్కింటికి వెళ్ళాలి అంటే కిందకి దిగి వరండా గుండా వెళ్ళాల్సిందే కదా అని శునకానందపడ్డాను.

ఎప్పుడు లేచాడో కళ్యాణ్ గాడు టిఫిన్ వాసన వచ్చేసరికి నిద్ర లేచి పళ్ళు తోమడం మొదలు పెట్టాడు. "ఎంట్రా బాబ్జిని ఏదో అమ్మాయిల గురించి అడుగుతున్నావ్? ఎంటీ కథ?" అన్నాడు.

హమ్మ పిడుగా.. వినేశాడన్న మాట...అనుకుని.."ఏమీ లేదురా అమ్మాయిలకు పూరీలు పెట్టి మనకు ఇడ్లీలు పెట్టారంట..ఎందుకు అని అడుగుతున్నాను "..అని చిన్న అబద్దమాడేశాను.

"అవునా...ఇంత అన్యాయమా...అసలు మగ పెళ్ళి వారం అనుకుంటున్నారా...ఏమనుకుంటున్నారు రా...పిలువు రాంబాబు గాడిని " అంటూనే ఒక పక్క ఇడ్లీలు తినడం కూడా స్టార్ట్ చేసేశాడు కళ్యాణ్ గాడు.

"ఊరికే అన్నాలేరా...పైన అమ్మాయిలు వాళ్ళ ఇంటికి వెళ్ళి తింటారంట" అని నవ్వుకుంటూ సముదాయించాను వాడిని.

మేము తినడం ముగించి బయట వసారాలోకి వచ్చేసరికి పై నుండి దిగి అమ్మాయిలందరూ పక్కన రాంబాబు వాళ్ళ ఇంటికి వెళ్తున్నారు. వాళ్ళని చూసి కళ్యాణ్ గాడు "బ్రేవ్" మని త్రేంచాడు కావాలని. వాళ్ళు కనీసం పట్టించుకోకపోవడంతో నోరుమూసుకున్నాడు.

ఇంతలో ఇంటి బయట బజార్లో ఒక కూరగాయలు అమ్మే అమ్మాయి "బాబూ...కొంచెం ఈ కూరగాయల గంప తల మీద పెట్టుకోవడానికి సాయం చెయ్యి బాబు" అని అడిగింది. కళ్యాణ్ "కొంపదీసి మమ్మల్ని కాదు కదా..." అన్నట్లు అనుమానం గా చూస్తున్నాడు. ఆమె మళ్ళీ మమ్మల్నే చూసి అడుగుతుంది. నేను వెంటనే వెళ్ళి ఆమె తల మీద పెద్ద కూరగాయల గంప పెట్టడానికి సాయం చేసి వచ్చాను. ఆ బరువు ఆమె రోజు మొత్తం తల మీద పెట్టుకుని అమ్మటానికి వెళ్తుంది అని ఊహిస్తేనే...మనం చేసే ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం దీని ముందు చాలా ఈజీ అనిపించింది. ఆమెకి సాయం చేసి లోపలకి వస్తుంటే ప్రవల్లిక నా వైపు చూసుకుంటూ వెళ్తుంది.

"మొత్తానికి ఈ కూరగాయలమ్మే అమ్మాయి సరైన సమయానికి వచ్చి ప్రదీప్ గాడికి అమ్మాయిల ముందు నాలుగు మార్కులు వేసి వెళ్ళింది ..." అనుకున్నాడు కళ్యాణ్.

అమ్మాయిలందరూ పక్కింట్లో టిఫిన్ కార్యక్రమాలు ముగించుకుని మళ్ళీ పైకి వెళ్తున్నారు. ఇంతలో మా కళ్యాణ్ గాడు "ఏంటండి మీకు బోర్ కొట్టడం లేదా...మాకు పిచ్చ బోర్ కొడుతుంది" అన్నాడు. ఈసారి అమ్మాయిలందరూ కాస్త సానుకూలంగా స్పందించి "అవును మాకు కూడా బాగా బోర్ కొడుతుంది..కానీ బయటకి ప్లాన్ చేద్దాం అంటే బాగా ఎండలు ఉండేలా ఉన్నాయి. అసలే రేపు పెళ్ళి ఉంది.." అంటూ తమ అందం ఎక్కడ తరిగి పోతుందో అని చెప్పకనే చెప్పారు. కొన్ని మాటాలు అయ్యాక శ్రావ్య కలగజేసుకుని "మేము ఒక గంటలో రెడీ అయి వస్తాం...ఏదన్నా ప్లాన్ చెయ్యండి" అని బాల్ మా కోర్ట్‌లో వేసి అందరూ పైకి వెళ్ళిపొయ్యారు.

గంట గడిచిపోయింది...నేను కళ్యాణ్ గాడిని అడిగాను "ఏరా ఏమి ప్లాన్ చేశావు టైంపాస్ కి" అని ! వాడు దానికి "మైన్ హూ నా " అన్న రేంజ్‌లో "నాకు వదిలెయ్" అన్నట్లు చూశాడు. సరేలే అని ఊరుకున్నాను. గంట దాటి పదిహేను నిముషాలు అయ్యింది. వాళ్ళు ఇంకా ఎవరూ కిందికి రాలేదు. నా వాలకం చూసి అన్నాడు కళ్యాణ్ గాడు. "ఒరేయ్ అమ్మాయిలు గంట అంటే కనీసం డబుల్ వేసుకోవాలి.." ఆ మాత్రం తెలియకపోతే ఎలారా బాబు అని నవ్వసాగాడు. కళ్యాణ్ గాడు చెప్పినట్లే వాళ్ళు దాదాపు రెండు గంటల తర్వాతే వచ్చారు.

"చెప్పండి....ఏం ప్లాన్ చేశారు" అంది శ్రావ్య వస్తూనే. దానికి జవాబుగా కళ్యాణ్ జేబులో నుండి రెండు పేక సెట్లు తీసి ముందు పెట్టాడు. ఇప్పుడు మనకి టైం కిల్ చెయ్యడానికి ఇదే మార్గం అన్నాడు. శ్రావ్య, ఇంకొక ఇద్దరు "బోర్" అన్నారు. ప్రవల్లిక, "నాకు పెద్దగా రాదండి...కానీ మీరు ఆడుతుంటే చూస్తూ ఉంటాను" అంది.

ఇంతలో నేను మొహమాటపడుతూ "రాముడూ..సీత ఆట ఆడదామా" అన్నాను. మా కళ్యాణ్ గాడు నన్ను ఎగతాళి చేసే లోపే..."సూపర్ ఐడియా" అంది ప్రవల్లిక. ఆమె ఎగ్జైట్మెంట్ చూసి అమ్మాయిలందరూ "ఓ కే" అన్నారు. ఇంక పెద్ద చాయిస్ లేక కళ్యాణ్ కూడా సరే అన్నాడు.

బాబ్జీ గాడి చేత ఒక నోట్ బుక్ తెప్పించి ఆట ఆడటం మొదలుపెట్టాం. బాబ్జీ గాడితో కలిపి మొత్తం ఏడుగురం ఉన్నాం. రాంబాబుని కూడా పిలుద్దాం అనుకున్నాం కానీ.. వాడిని డిస్టర్బ్ చెయ్యడం ఇష్టం లేక వదిలేశాం. ఇంత మందితో "రాముడు ..సీత" ఆట నేను ఎప్పుడూ ఆడలేదు. రాముడు, సీత తో పాటు ఇంకా రామాయణంలోని ఐదు పాత్రలు తీసుకుని చీటీ మీద రాసి మడతపెట్టి వెయ్యాలి. అందరూ తలా ఒక చీటీ తీసుకున్నాక ఎవరికి రాముడు వస్తుందో వాళ్ళు సీత పేరుతో ఉన్న చీటీ ఎవరికి వచ్చిందో కనుక్కోవాలి. సరిగ్గా కనుక్కుంటే వారికి 1000, సీత చీటీ వచ్చిన వారికి సున్నా వస్తుంది. అదే సరిగ్గా కనుక్కోలేక పోతే సీత చీటీ వారికి 1000, రాముడు చీటీ వచ్చిన వారికి సున్నా వస్తుంది. మిగిలిన ఐదుగురికి వారి చీటీ మీద ఉన్న స్కోర్ (900 నుండి 300 వరకు) ఎంత ఉంటే అంత వస్తుంది.

ఆట ఆడటం మొదలు పెట్టాం. ఇందులో ముఖ కవళికలను బట్టి కొంత వరకూ సీత చీటీ ఎవరికి వచ్చిందో చెప్పొచు. మరీ ముదుర్లు అయితే కొంచెం కష్టం. రెండో రౌండ్లో నాకు రాముడు వచ్చింది. అందరినీ చూస్తున్నాను. ప్రవల్లిక దగ్గరికి వచ్చేసరికి తల పైకీ కిందకీ ఊపి "అవును" అన్నట్లు ఎవరికీ కనపడకుండా చిన్నగా సైగ చేసింది. నమ్మలేక పోయాను నేను...ఏంటిది.. నేను గెలవాలని తను కోరుకుంటుందా....ఎందుకిలా? ఇది దేనికి సంకేతం? తన పేరు చెప్పి తనకి సున్నా తెప్పించడం ఇష్టం లేక నేను కళ్యాణ్ పేరు చెప్పాను. ప్రవల్లికకు కూడా నేను కావాలనే తన పేరు చెప్పలేదు అని అర్థం అయింది. నాకు సున్నా వచ్చినా ఆ రౌండ్లో ప్రవల్లిక గెలిచింది...కాదు గెలిపించాను. అలా చాలా సేపు చిన్నప్పటి కబుర్లు చెప్పుకుంటూ ఆడుతూనే ఉన్నాం. ఇంతలో పక్కింటి నుండి బాబ్జీ ని కేకేశారు. టైం చూసుకుంటే ఒంటి గంట. అందరికీ ఆశ్చర్యం వేసింది. దాదాపు మూడు గంటల పాటు ఆడుతూనే ఉన్నాం అన్నమాట. అందరూ కలిసి ఆడుకునే ఈ ఆటల ముందు ఒంటరిగా ప్రపంచంతో సంబంధం లేనట్లు ఆడుకునే వీడియో గేమ్స్ ఏ పాటి.. అనిపించింది.

మధ్యాహ్నం భోజనాలు ముగించి అందరం కాసేపు రెస్ట్ తీసుకున్నాం. ఈలోగా మళ్ళీ పైకీ కిందకీ టిఫినీలు, కాఫీలు పంపారు. ఎందుకో నా మనసులో ఆలోచనలు పరిగెడుతున్నాయి. సంవత్సరం నుండి ఇంట్లో పోరు పెడుతున్నారు పెళ్ళి చేసుకోమని. "ఉద్యోగంలో చేరి మూడు సంవత్సరాలు కూడా కాలేదు" అని దాటేస్తున్నాను.

ప్రవల్లిక...ఆ పేరు నన్ను ఏదో మాజిక్ కి గురి చేస్తుంది... కుదురుగా సమాధానం చెప్పే తత్వంలో ఒక "నమ్రత"...చిన్ననాటి ఆటల్లో ఆనందం పొందగల "సహజత్వం"...ఫీలింగ్స్ దాచుకోలేని "అమాయకత్వం"...ఇవన్నీ ..ఈ కాలంలో అమ్మాయిల్లో సాధ్యమా...తలచుకుంటే...మనసు దూది పింజలా తేలిపోతుంది..." ప్రవల్లిక నాకోసమే" అని..మనసు మారాం చేస్తుంది... ఇయర్ ఫోన్స్‌లో నాకు ఇష్టమయిన సంగీతం వింటూ ఆలోచనల్లో మునిగిపోయాను....

★★★ ★★★ ★★★

కళ్యాణ్ కి ఏమి చెయ్యాలో అర్థం కాక చస్తుంటే పైన బాల్కనీ నుండి చిన్నగా అమ్మయిల మాటలు వినిపించాయి. అసలు ఈ అమ్మాయిల ఏం మాట్లాడుకుంటున్నారో తెలుసుకోవాలనే కుతూహలంతో మెల్లగా నక్కి నక్కి మెట్లు ఎక్కుతూ పైదాకా వెళ్ళి చివరి మెట్టు దగ్గర ఆగి ఎవరికీ కనపడకుండా వినసాగాడు.

అమ్మాయిలు మధ్యహ్నం ఆడిన "రాముడు.. సీత" ఆట గురించి మాట్లాడుకుంటున్నారు.
శ్రావ్య అంటుంది, "ప్రవల్లిక...నీకు సీత చీటీ వచ్చినప్పుడు ప్రదీప్ కి సైగ చెయ్యడం మేము చూడలేదనుకుంటున్నావా" అని.
దానికి ప్రవల్లిక ఫీలింగ్స్ ఏమిటో కళ్యాణ్‌కి కనపడక ఊహించుకుంటున్నాడు.

ఇంతలో మిగిలిన అమ్మాయిలు "అబ్బా ఎంత సిగ్గుపడుతుందో మా ప్రవల్లిక.." అంటున్నారు.
"అమ్మ ప్రదీప్ గా....ఇంత జరుగుతున్నా...నేను కనిపెట్టలేక పొయ్యానా?" అని మనసులో అనుకున్నాడు.
మళ్ళీ శ్రావ్య అంది, "అది సరే కానీ నువ్వు సైగ చేసినా ప్రదీప్ చెప్పలేదూ అంటే...ప్రదీప్ కి నువ్వు ఓడిపోవడం ఇష్టం లేదన్న మాట".

"అయితే ప్రదీప్ కూడా నిన్ను ఇష్టపడుతున్నాడులా ఉందే. మీ ఇద్దరూ ఒకటయితే మేము చాలా హాపీ" అన్నారు ముసి ముసి నవ్వులు నవ్వుతూ...
ఇంతలో శ్రావ్యకి కళ్యాణ్ నీడ కనిపించింది. మెల్లగా తన ఫ్రెండ్స్ కి చూపించి "రియాక్ట్ అవ్వొద్దు" అన్నట్లుగా మూతి మీద వేలు పెట్టింది.
"నేను లోపలకెళ్ళి వాటర్ తాగి వస్తా" అని కళ్యాణ్ కి కూడా వినిపించేలా చెప్పి శ్రావ్య మెల్లగా మెట్ల దగ్గరికి వచ్చి కిందకి తొంగి చూసింది. అక్కడ కళ్యాణ్ తల కిందకి పెట్టి నక్కి ఉండటం చూసింది. మెల్లగా తన సీట్లోకి వెళ్ళి కూర్చుంది.
"ఇంతకీ కళ్యాణ్ మీద మీ అభిప్రాయం ఏమిటే" ? అని అడిగింది టాపిక్ మారుస్తూ..
టాపిక్ తన మీదకి డైవర్ట్ అవ్వడంతో చెవులు రిక్కించి వింటున్నాడు కళ్యాణ్.
"ఏమో ..నాకు తెలియదు" అంది ప్రవల్లిక.
మిగిలిన ఇద్దరు అమ్మయిలు "ఆ సమోసా మొహం గురించి ఇప్పుడు ఎందుకే....ఎప్పుడూ సొంగ కారుస్తూ చూస్తూ ఉంటాడు...అతనికి ప్రదీప్ కి చాలా తేడా ఉంది.." అన్నారు....హేళనగా నవ్వుతూ..
అది వినగానే కళ్యాణ్ మొహంలో నెత్తురు చుక్క లేదు. "ఎంత అవమానం..వీళ్ళకి ఎలా అయినా బుద్ధి చెప్పాలి" అనుకుంటూ మెట్లు దిగి మెల్లగా కిందకి వచ్చేశాడు.

★★★ ★★★ ★★★

"అరేయ్...పెద్ద మోసం జరిగిపోయింది"... తలుపులు వేసి లోపలికి వస్తూ ప్రదీప్ చెవిలో ఇయర్ ఫోన్స్ లాగి అన్నాడు కళ్యాణ్.
"ఏమయ్యిందిరా..." అర్థం కాక అన్నాడు ప్రదీప్.
"ప్రవల్లిక మీద నీ అభిప్రాయం ఎమిటి?" అన్నాడు కళ్యాణ్.
హఠాత్తుగా అలా అడిగే సరికి ప్రదీప్ కి ఏమీ అర్థం కాలేదు. "చాలా మంచి అమ్మాయి కదరా...నువ్వేమంటావ్" అన్నాను ఉత్సాహంగా..
"ఆ అమ్మయి పొద్దున్న మనం ఆడుకునేటప్పుడు నీకు సీత హింట్ ఇవ్వడానికి ట్రై చేసిందా" అన్నాడు కళ్యాణ్.
"ఈ విషయం వీడు కూడా గమనించాడా" అని ఆశ్చర్యపోతూ "అవును" అన్నాను..
"అంతా పచ్చి మోసం రా..వాళ్ళు టైంపాస్ కోసం నిన్ను బకరాని చెయ్యడానికి అలా అన్నారు. ఇప్పుడే పైకి వెళ్ళి వాళ్ళు మాట్లాడుకున్నవన్నీ విన్నాను" అన్నాడు కళ్యాణ్.
నేను "జోక్ చేయకురా" అనగానే.."నిజం రా ప్రామిస్" అన్నాడు కళ్యాణ్
ప్రదీప్ వింటున్నది నమ్మలేక పోతున్నాడు. ఇది నిజమేనా...ఇప్పటి దాకా ప్రవల్లిక గురించి ఎంత గొప్పగా ఊహించుకున్నాడు తను? చివరికి తను ఇంత ప్లాన్ వేస్తుందా?
"ప్రవల్లిక ఇప్పుడే ఆ మాట శ్రావ్యతో చెప్పడం నేను చెవులారా విన్నాను.. ఇంకా ఏమందో తెలుసా.. నువ్వు పొద్దున్న కూరగాయలు అమ్మే అమ్మాయికి సాయం చెయ్యడం కూడా ఏదో వాళ్ళ దగ్గర షో చెయ్యడానికే అంట..." అన్నాడు కళ్యాణ్ .. నా మనసులోని అగ్నికి ఆజ్యం పోస్తూ. నా మనసు ముక్కలయ్యింది. కళ్యాణ్ ఏమి చెప్తున్నాడో చెవులకు వినపడటం లేదు.

★★★ ★★★ ★★★

రాంబాబు గాడి పెళ్ళి ఘనంగా జరిగింది. పెళ్ళిలో ప్రవల్లిక కనిపించినా ముక్తసరిగా నవ్వి ఊరుకున్నాను. కళ్యాణ్ చెప్పింది తలచుకుంటుంటే ‘‘అంతా ఒక కల అయితే బాగుండు’’ అనిపించింది.

రాత్రి అంతా పిచ్చి ఆలోచనలతో ఎప్పుడో అర్ధరాత్రి దాటాక నిద్రపోయాను. ఆదివారం పొద్దున్నే లేచే సరికి 8 దాటేసింది. 10 గంటలకు హైదరాబాద్ ట్రైన్. గబ గబా రెడీ అయ్యి కళ్యాణ్ గాడిని లేపాను. వాడు అలా రెడీ అయ్యే లోగా కొంచెం ఫ్రెష్ ఎయిర్ కోసం వరండాలోకి వచ్చాను. ఇంతలో పై నుంచి అమ్మయిలు అందరూ దిగుతున్నారు. పలకరించాలో లేదో అర్థం కాలేదు. ఏదో మోసపోయిన భావన ఉక్రోషం లా మారుతుంది. ఎలా అయినా బదులు తీర్చుకోవాలి అనిపిస్తుంది.

"ప్రవల్లిక...నీతో ఒక నిముషం మాట్లాడొచ్చా...." అన్నాను నాకు తెలియకుండానే.

ప్రవల్లిక ఆగింది. మిగిలిన అమ్మాయిలు చిన్నగా నవ్వుకుంటూ ముందుకు వెళ్ళిపోయారు. వాళ్ళ నవ్వు చూస్తుంటే ఇంకా కోపం వస్తుంది. అయినా తమాయించుకుని చిన్న నవ్వు పులుముకుని "ఐ లైక్ యూ ప్రవల్లిక.." అన్నాను. ప్రవల్లిక ఆశ్చర్యపోయినా పైకి కనపడనివ్వలేదు. ఆమెకు మనసు సరిగమలు పలికినట్లు అనిపించింది. "ఐ లైక్ యూ టూ.." అని వెంటనే చెప్పాలని అనిపించినా వెంటనే మాటలు బయటకు రాలేదు. ఇంతలో ప్రవల్లికని చూసి బిగ్గరగా నవ్వాను. ఆ నవ్వులో మృదుత్వం లేదు....వెకిలిగా నవ్వాను. ప్రవల్లిక అర్థం కానట్టు చూసింది.

ఎంటీ ఆశ్చర్యపోతున్నావా.....మీరు మమ్మల్ని వెధవల్ని చెయ్యడానికి ట్రై చేసిన విషయం తెలియదనుకున్నావా? ఇప్పుడు నిజం చెప్తున్నాను విను ... "ఐ హేట్ యూ..." అన్నాను కోపంగా. అంతలో వెనకగా వచ్చిన కళ్యాణ్ ఏదో విజయం సాధించినట్లు పెదాలతో నవ్వుతున్నాడు. ప్రవల్లికకి విషయం కొద్దిగా అర్థం అయ్యింది.

"చాలా థాంక్స్ ప్రదీప్ గారు" అంది ప్రవల్లిక.

అయోమయంగా దేనికన్నట్లు చూశాను.

"ఏమి జరిగిందో నేను ఊహించగలిగాను...పాపం మీరే ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లున్నారు.. మీ గురించి చాలా గొప్పగా అనుకున్నాను. కానీ మీరూ అందరిలాగే ఆలోచిస్తారని ఊహించలేదు. కళ్ళతో చూసేవే నమ్మలేని కాలంలో కేవలం చెవితో విన్న విషయాలతో ఒక కంక్లూజన్కి వస్తున్న మిమ్మల్ని చూస్తే జాలేస్తుంది...నిజం తెలుసుకోకుండా ఎదుటి వారి మీద అంత తొందరగా ఒక అభిప్రాయానికి రావడం మంచిది కాదు"

నేను కూడా "ఐ లైక్ యూ" అని చెబుదాం అనుకున్నాను. కానీ నేనెంత లక్కీయో కదా అనిపిస్తుంది...మనసులో మాట చెప్పే లోగానే మీ బుద్ధి బయటపడింది. ఏ బంధానికయినా, బాంధవ్యానికయినా...నమ్మకం ముఖ్యం. ఎదుటి వారికి మకిలి అంటించే ముందు కనీసం జరిగిన దాని గురించి మీరు తెలుసుకునే ప్రయత్నం చేసి ఉంటే నేను ఎంతో సంతోషించేదాన్ని.

మన స్నేహితులని చూసి మనల్ని అంచనా వెయ్యొచ్చు అని ఎందుకంటారో ఇప్పుడు అర్థం అయ్యింది అని కళ్యాణ్ వైపు జుగుప్సగా చూసింది.

"కళ్యాణ్ గారు...మీకు థాంక్స్ చెప్పుకోవాలి. మీరు లేకపోతే నేను నమ్మకం అనే మాట మీద పెద్దగా నమ్మకం లేని వ్యక్తిని నమ్మేదాన్ని. అనవసరంగా బంధం పెంచుకునే దాన్ని..." అని చెప్పి వెళ్ళిపోయింది.

నేను కళ్యాణ్ వైపు చూడగానే వాడు సిగ్గుతో తలదించుకుంటూ "సారీ రా..." అన్నాడు.

వాడి మీద నాకు కోపం రాలేదు. వాడు నాకు సారీ చెప్పక్కర్లేదనిపించింది....ఎందుకంటే వాడు నాలో లోపాన్ని ఎత్తి చూపి సరిదిద్దుకునే అవకాశం ఇచ్చాడు. మంచిని చూసి మాత్రమే మంచిని నేర్చుకోనక్కర్లేదు. ఇది చేడు అని తెలిస్తే ... అది చెయ్యకపోవడం వల్ల కూడా మంచే జరుగుతుంది. ప్రవల్లిక నాకంటే చిన్నదయినా...నేను ఆమె ముందు చాలా చిన్నగా కనిపించాను. మనిషి తన వయసు చేత పెద్దవాడు ఎప్పటికీ కాలేడు అన్నది నిజమనిపించింది. ప్రవల్లిక అంటే "ప్రశ్న" అని అర్థం అయినా...ఆమె నా జీవితానికి చక్కటి "సమాధానం" ఇచ్చింది.

# Our Proud Sponsors


**VTECH**

3525 H Ellicott Mills Dr,
Suite # 106, Ellicott City
MD 21043
Phone: 415-797-7219
Email: harsha@vtech-llc.com
http://www.vtech-llc.com

- ✓ Application Performance Improvement
- ✓ Risk Management
- ✓ Robustness of Application
- ✓ Scalability and Flexibility
- ✓ Budgetary Benefits
- ✓ Staff Augmentation

**KIDDIE ACADEMY®**
EDUCATIONAL CHILD CARE

**Mamatha Dasari**
9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham

# బహుబమస్తు .. బహమాస్




TAM కుటుంబ సభ్యుడు ప్రసాద్ గణపనేని గారు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల సమేతంగా ఏడు రోజుల పాటు బహమాస్ యాత్రకు వెళ్ళి వచ్చారు. ఈ సందర్భం గా ఆ యాత్ర విశేషాలు వారిని అడిగి తెలుసుకుని అవి పాఠకులకు, క్రూజ్ (పడవ / నౌక) ప్రయాణం చేసే ఆశక్తి ఉన్న వారికి ఉపయోగపడవచ్చని అందిస్తున్నాము. చదివి ఆనందించండి.

బహమాస్ అంటే దాదాపు 700 పైగా చిన్న చితకా ద్వీపాల సముదాయం. దీన్ని అధికారికంగా "కామన్ వెల్త్ ఆఫ్ బహమాస్" అంటారు. ఎప్పటి నుండో క్రూజ్ ప్రయాణం చేయాలన్న నా కోరిక తీర్చుకునే సమయం వచ్చేసరికి ఎంతో ఆనందంగా, ఉత్సుకతగా అనిపించింది. దీని కోసం ఆరు నెలల ముందు నుండే ప్రణాళిక వేశాం అంటే మీరు ఆశ్చర్యపోవచ్చు. కానీ వెళ్ళింది మా కుటుంబం ఒక్కరమే కాదు. నేను అమెరికా వచ్చినప్పటి నుండి పరిచయం అయిన ముఖ్యమైన మిత్రులు, కొంత మంది బంధువుల కుటుంబాలు కలిపి మొత్తం 18 మంది కుటుంబాలకు చెందిన 100 మంది సభ్యులు ఈ ప్రయాణంలో భాగం. బాహుబలి తీయడానికి రాజమౌళి ఎంత కష్టపడ్డాడో తెలియదు కానీ...అమెరికా లోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 100 మందిమి కలిసి చేసిన ఈ మహా యాత్ర సాకారం కోసం మేము చాలా కష్టపడ్డాం.

**ఖర్చు:** ముందుగా ప్లాన్ చేసుకుంటే టిక్కెట్ తక్కువ ధరకు లభించే అవకాశం ఉంటుంది. రూము, తిన్నంత భోజనం టిక్కెట్టు ధరలో భాగమే. స్పెషల్ ఆర్డర్ చేసే భోజనం, అక్కడ చేసే షాపింగ్ మొదలైన వాటికి విడిగా కట్టుకోవలసి ఉంటుంది. క్రూజ్ ఎక్కగానే ప్రతి ఒక్కరికీ ఒక "యాక్సెస్ కార్డు" ఇవ్వడం జరుగుతుంది. అది ముందుగానే మన దగ్గర తీసుకున్న క్రెడిట్ కార్డుకు అనుసంధానం చేయబడుతుంది. ఇక క్రూజ్‌లో ఏ షాపింగ్ చేసినా ఆ యాక్సెస్ కార్డు గీకడమే ! నొప్పిలేకుండా ఖర్చు చెయ్యొచ్చు (యాత్ర ముగిశాక నొప్పులు గురించి ఆలోచించవచ్చు అనుకోండి). మాకు ప్రతి ఒక్కరికీ దాదాపు $700 టిక్కెట్ ఖరీదు, ఇంకా క్రూజ్‌లో జరిపిన షాపింగ్ కోసం మరో $2000 వెరసి ముగ్గురు కుటుంబసభ్యులకు 7 రోజులకు $6000 వరకు ఖర్చు అయ్యింది. ఇంకా ఎక్కువ షాపింగ్ చేసే వారికి ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది.

క్రూజ్‌లో కూడా ఫ్లైట్‌లో లాగానే ప్రతి ఒక్కరికీ రెండు పెద్ద సూట్‌కేస్‌లు, ఒక చిన్న సూట్‌కేస్‌ను అనుమతిస్తారు. మనం తీసుకున్న టిక్కెట్టు ను బట్టి మనకు రూం కేటాయిస్తారు. ఇందులో సింగిల్, డబుల్, సూట్..ఇలా రక రకాల తరగతులు ఉంటాయి. మాకు ఇచ్చిన సింగిల్ రూములో TV, లాకర్, కబోర్డ్, ఫ్రిడ్జ్, ఒక ఇద్దరు పడుకోవడానికి మంచం, ఇంకొక సోఫా (దీన్ని మంచం గా ఉపయోగించుకోవచ్చు), అటాచ్ అయి ఉన్న బాత్రూం ఉన్నాయి. రూము నుండి బయటకు అద్దాల విండో నుండి సముద్రం ఎప్పుడూ కనపడుతుంది. అవసరం లేనప్పుడు, రాత్రి పూట పడుకునే ముందు కర్టెన్స్ వేసి ఉంచవచ్చు. అప్పుడు సముద్రం మధ్యలో ఉన్న భావనే ఉండదు.

క్రూజ్‌లోకి వెళ్లిన వెంటనే మన ఫోన్‌లు ఏరోప్లేన్ మోడ్ (Aeroplane Mode) లో పెట్టాలి. లేదంటే మనకి దారి పొడవునా ఇంటర్నేషనల్ రోమింగ్ పడుతుంది. అత్యవసరం అనుకున్నప్పుడే వాడుకోవడం మంచిది. మనం మధ్యలో ఎక్కడన్నా ద్వీపాల్లో దిగినప్పుడు మళ్ళీ U.S పరిధిలోకి వస్తుంది. అప్పుడు మళ్ళీ డాటా, కాల్స్ ఉపయోగించుకోవచ్చు.



నాగప్రసాద్ గారి కుటుంబ సభ్యులు


సముద్ర దర్శనం


కిటికీ నుండి సముద్ర దర్శనం

**మొదటి రోజు:** నవంబర్ 7న సరిగ్గా మధ్యహ్నం 12:30 కు మేము మేరీలాండ్‌లోని బాల్టిమోర్ పోర్ట్‌లో "కార్నివాల్ ప్రైడ్ క్రూజ్" లో ప్రయాణం మొదలు పెట్టాము. ప్రయాణికులు అందరూ ఒకేసారి ఎక్కడానికి ప్రయత్నిస్తే కష్టం కాబట్టి అందరికీ ఒక 30 నిముషాల టైం స్లాట్‌లలో టైం కేటాయిస్తారు. క్రూజ్‌లో మొత్తం పది అంతస్తులు ఉన్నాయి. ఇవి కాక కింది భాగంలో నీటి లోపలగా ఉండే మూడు అంతస్తులు సిబ్బంది ఉండటానికి, ఇతర అవసరాలకు కేటాయింపబడ్డాయి. ఈ క్రూజ్‌లో దాదాపుగా 1100 మంది ప్రయాణికులు ఉంటే దానికి సమానంగా ఇంకో 1100 మంది సిబ్బంది ఉండటం గమనార్హం. ఈ సిబ్బందిలో ప్రతి నలుగురిలో ఒకరు భారతీయులు కనపడటం కద్దు. భారతీయులు ముఖ్యంగా వంట వారిగా, సెక్యూరిటీ స్టాఫ్‌గా, డాక్టర్లుగా సేవలు అందిస్తున్నారు. ప్రయాణీకుల్లో దాదాపు 25 శాతం మంది భారతీయులు ఉన్నట్లుగా నాకు అనిపించింది. మిగిలిన వారిలో అన్ని జాతుల వారు ఉన్నారు.

మొదటి రోజు కొద్దిగా క్రూజ్ ప్రయాణం లో ఉయ్యాల ఊగిన భావనలో ఉన్నాము. అది మెల్లమెల్లగా అలవాటు అయ్యింది. ఇక యాత్ర కి వెళ్ళబోయే ముందు సముద్ర ప్రయాణం పడని వారి కోసం (sea-sickness) కొన్ని మాత్రలు తీసుకెళ్ళడం మంచిది. కొంత మందికి అవసరం పడొచ్చు. చిన్న చిన్న ఇబ్బందులన్నింటికి టాబ్లెట్లు అక్కడ ఉన్న మెడికల్ రూం లో ఉచితంగానే లభిస్తాయి. ఇక ఏదయినా ఇబ్బంది వస్తే వెంటనే స్పందించే డాక్టర్లు ఉంటారు. వాటికి చార్జీలు అదనం. అయినా అంత అవసరం సగటు ప్రయాణికుడికి రాకపోవచ్చు. క్రూజ్ ప్రయాణం ఎక్కువగా తీరం వెంబడి సాగుతుంది. దీని వల్ల ఏదయినా వాతావరణం అనుకూలించకపోయినా, ఇంకేమయినా ఇబ్బంది వచ్చినా తీరానికి చేరడానికి పెద్ద సమయం పట్టకుండా అన్నమాట. దీని వల్ల ప్రయాణం దూరం పెరిగినా..భద్రత ఎక్కువగా ఉంటుంది.

**విశేషాలు:** షాపింగ్ మాల్స్, స్విమ్మింగ్ పూల్స్, రకరకాల భోజనం వేడిగా వడ్డించే హోటళ్ళు, డాన్స్ క్లబ్బులు, రకరకాల కళాకారుల ప్రదర్శనలు.. సాంబ, జుంబా లాంటి రకరకాల నృత్యాలు, ఆసుపత్రులు, వ్యాయామ శాలలు, కాసినోలు, స్పా, ఆట స్థలాలు, పిల్లలకు వాటర్ పార్కులు మొదలైన హంగులతో ఈ క్రూజ్ ఒక మినీ పట్టణాన్ని తలపిస్తుంది. చుట్టూ ఉన్న నీటిని గమనించకుండా, కొద్దిపాటి కుదుపులు (అలల వల్ల) మినహాయిస్తే మన ఊరిలో ఉన్నట్లే ఉంటుంది.

అప్పటికప్పుడు ఫ్లాష్ సేల్స్ అని ఎక్కువ డిస్కాంట్స్ పెట్టి రకరకాల వస్తువులు అమ్ముతూ ఉంటారు. ఇవి దారి పొడుగునా సాగుతూనే ఉంటాయి. ఎవరివయినా పుట్టినరోజు ఉంటే వారి పేర్లు పెద్ద స్క్రీన్ మీద డిస్ప్లే పెట్టి సర్ప్రైజ్ విషెస్ తెలియజేస్తారు. ఇక తిండి విషయానికి వస్తే తిన్నవారికి తిన్నంత. దాదాపు రోజులో ఒక 18 గంటల పాటు హోటళ్ళు పని చేస్తూనే ఉంటాయి. భోజనాల్లో కూడా చెప్పలేనన్ని రకాలు. ఇండియన్, అమెరికన్, చైనీస్, మెక్సికన్, కరీబియన్, ఇటాలియన్, జపనీస్.. ఇలా ఒకటేమిటి..అన్ని రకాల తిండి దొరుకుతుంది. ఇవి కాక స్పెషల్ ఆర్డర్స్ ఇచ్చి ప్రత్యేకంగా తయారు చేయించుకోవచ్చు. అటువంటి వాటికి అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అతిగా తింటే సముద్ర ప్రయాణంలో అజీర్తి చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి మన శరీరానికి సరిపడే ఆహారం తీసుకుంటే మంచిది. ఎంత తిన్నా...తెలియకుండా క్రూజ్‌లో మైళ్ళకు మైళ్ళు నడిచేస్తాం కాబట్టి పెద్దగా ఇబ్బంది లేదు. ఒక తాగే నీరు మాత్రం కొంచెం ఉప్పగా ఉన్నట్లు అనిపిస్తాయి. కొంచెం ఖర్చు చేస్తే మినరల్ వాటర్ కూడా కొనుక్కుని తాగవచ్చు. ఇక పొగరాయుళ్ళకి పై అంతస్తులో ప్రత్యేక విభాగాలు ఉంటాయి. అక్కడికి వెళ్ళి ఎంచక్కా సిగరెట్లు ఊదెయ్యొచ్చు. ఇంకా కాసినోల్లో కూడా సిగరెట్లు అనుమతిస్తారు. ఇక మందు బాబుల కోసం రకరకాల డ్రింక్స్ కి కొదవే లేదు. కాకపోతే అన్నింటికీ విడిగా డబ్బులు చెల్లించాల్సిందేనండోయ్ !



రూం లోపలి భాగం

ఒక రెండు రాత్రులు ప్రత్యేకంగా ప్రొఫెషనల్ నైట్స్ ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా ఫొటో సెషన్లు నడుస్తాయి. అక్కడ రకరకాల స్టూడియోలు ఉంటాయి. మనం చక్కగా మంచి డ్రెస్ వేసుకుని ఉంటే రకరకాల ఫొటోగ్రాఫర్లు మన దగ్గరికి వచ్చి ఫొటోలు తీసి వెళ్తూ ఉంటారు. కొద్ది సేపటి తర్వాత అవి డిస్ప్లేలో పెడతారు. మనకు నచ్చితే అవి కొనుక్కోవచ్చు. ఒక A4 సైజు ఫొటో ధర దాదాపు 20 డాలర్లు ఉంటుంది.

**మొదటి మజిలీ** (Day-3-Morning TO Day-3-Evening): బహమాస్ అంటే ద్వీప సముదాయం అని ముందే చెప్పుకున్నాం కదా.. మూడవ రోజు ఉదయానికి పోర్ట్ కనెవరాల్ (**PORT CANAVERAL**) చేరుకున్నాం. ఇది ఫ్లోరిడాకి అతి దగ్గరగా ఉండే పోర్ట్. ప్రతి పోర్ట్‌కు చేరే ముందు అక్కడ ఏమేమి విశేషాలు ఉంటాయో క్రూజ్‌లో ముందుగానే డిస్ప్లే చేస్తారు. అందులో మనం విజిట్ చేయదల్చుకున్నవి ముందుగానే ఎంచుకోవచ్చు. దీని వల్ల పోర్ట్‌కు చేరాక సమయం ఆదా అవుతుంది. ఇది మన రూములో ఉన్న TV నుండి చేసుకోవచ్చు. అలా ఎంచుకున్న ఆప్షన్స్ మన యాక్సెస్ కార్డ్ కి యాడ్ చేస్తారు. ప్రతి దానికి ప్రత్యేక ధర ఉంటుంది. ఇక పోర్ట్‌లో దిగగానే అక్కడ రకరకాల బస్సులు లేదా దగ్గరలో ఉన్న పట్టణానికి తీసుకెళ్ళడానికి చిన్న క్రూజ్‌లు ఉంటాయి. ముందుగానే మనం ఎంచుకున్న ఆప్షన్స్ ని బట్టి మనం ఆ బస్సులో లేదా క్రూజ్‌లో ఎక్కవచ్చు. అందులో వెళ్ళి ఆయా ప్రదేశాల్లో ఉన్న విశేషాలు చూసి మళ్ళీ నిర్ణీత సమయానికి "కార్నివాల్ ప్రైడ్ క్రూజ్" కి చేరుకుంటాం. అక్కడ లోకల్ ప్రయాణానికి ముందుగానే క్రూజ్‌తో ఒప్పందాలు ఉంటాయి. ఆయా ప్రదేశాల్లో ఏమయినా కొనుక్కోవాలంటే మన యాక్సెస్ కార్డులు వాడుకోవచ్చు. PORT CANAVERAL కి దెగ్గరగా కొకోవ (KOKOA) బీచ్ బాగా ప్రసిద్ధి చెందింది. మేము అక్కడికి వెళ్ళి వచ్చాము. ఇక్కడ చెప్పుకోదగ్గవి కెన్నెడీ స్పేస్ సెంటర్, ఎయిర్ బోట్ టూర్, ఎడ్వెంచర్ థీం పార్క్, వాల్ట్ డిస్నీ మాజిక్ కింగ్‌డం, సీ వరల్డ్ మొదలైనవన్నీ ఉన్నాయి. మనకు ఉన్న సమయాన్ని బట్టి తగినవి ఎంచుకోవచ్చు. PORT CANAVERAL లో దాదాపు 6 గంటలు ఉన్నాక క్రూజ్ మళ్ళీ తిరిగి ప్రయాణం మొదలు పెట్టింది.



పోర్ట్ కనవెరల్ (PORT CANAVERAL)

**రెండవ మజిలీ** (Day-4-Morning - Day-4-Night): 4 వ రోజు ఉదయానికి నసావు (**NASSAU**) చేరాం. NASSAU బహమాస్ కి ప్రధాన కేంద్రం (capital). అది 24 మైళ్ళ పొడవూ, 7 మైళ్ళ వెడల్పు కల ద్వీపం. అక్కడ దిగాక బస్సులో ప్రయాణం చేస్తూ పెద్ద పెద్ద ఫ్లై ఓవర్లు, పార్లమెంటు భవనం, ప్రైం మినిస్టర్ బంగళా, విశాలమైన విడిది ఇళ్ళు.. అన్ని చూడటం అద్భుతంగా అనిపించింది. అక్కడి ప్రదేశాలను వర్ణిస్తూ ఉండే కొన్ని టీ షర్టులు, కీ చైన్లు, ఇతర వస్తువులు గుర్తుగా షాపింగ్ కూడా చేశాము. NASSAU లో ముఖ్యం గా చెప్పుకోదగ్గవి NASSAU టూర్, ప్రైవేట్ బీచ్ లు, ప్రైవేట్ ఐలాండ్స్, ఎడ్వెంచర్ స్పోర్ట్స్, ఫారెస్ట్ ట్రిప్ మొదలైనవి. మనకి ఉన్న సమయంలో అన్ని చూడలేము కాబట్టి మనకి బాగా నచ్చినవి ఒకటి లేదా రెండు సమయాన్ని బట్టి పాకేజీ కొనుక్కోవాలి. NASAAU లో దాదాపు 10 గంటలు ఉన్నాము. అక్కడి నుండి ఫ్రీపోర్ట్ (**FREEPORT**) కు బయలుదేరాము. అప్పుడే నాలుగు రోజులు అయిపొయ్యయా అనిపించింది. సాధారణంగా సముద్రంలోని ఉష్ణోగ్రత నేల మీద కంటే కొద్దిగా తక్కువ ఉంటుంది. మొత్తానికి దారి పొడవునా వాతావరణం ఎంతో అనుకూలంగా ఉంది.




నస్సావు ( **NASSAU** )

**మూడవ మజిలీ** (Day-5-Afternoon - Day-5-Night): 5 వ రోజు మధ్యాహ్నానికి చివరి మజిలీగా FREEPORT కు చేరాం. FREEPORT లో షాపింగ్ కూడా చేశాం. ఇక్కడ ముఖ్యంగా FREEPORT టూర్... బైక్, బీచ్, డాల్ఫిన్ ఎడ్వెంచర్ స్పోర్ట్స్, స్కూబా డైవింగ్ ఉంటాయి. అక్కడి నుండి బయలుదేరి ఏడవ రోజు ఉదయానికి యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకుని తిరిగి బాల్టిమోర్ చేరాము. ఇంటికి వచ్చిన ఒక రోజు వరకూ క్రూజ్ మూడ్‌లోనే ఉండి కొంచం ఊగుతున్నట్లే ఉంటుంది. ఈ ప్రపంచంలోకి రావడానికి కనీసం ఒక రోజైనా పడుతుంది.

ఎంటీ..ఇదంతా చదవగానే మీకు కూడా ఎప్పుడెప్పుడు క్రూజ్ లో ప్రయాణం చేద్దామా అనిపిస్తుందా? అయితే ఇంకెందుకు ఆలశ్యం...ప్లాను మొదలు పెట్టండి.





ఫ్రీపోర్ట్ (**FREEPORT**)

రచన: రాజశేఖర్ చెరుకూరి / సహకారం: నాగప్రసాద్ గణపనేని

# ఏమో .. గుర్రం ఎగరావచ్చు



- పరశురాం

హృతిక.. తిను!, హృతిక.. తిను! అని మా ఆవిడ అరుపులతో మెలకువ వచ్చి టైం చూసాను, ఉదయం 7:30 అవుతోంది. నిద్రాదేవి ని మళ్ళీ రాత్రికి రమ్మని చెపుతూ మంచం దిగి కిందికి వెళ్ళాను.మా బుడ్డోడు వాళ్ళమ్మ చంక దిగకుండా "దింపితే ఏడుస్తా" అనే బెదిరింపు ధోరణిలో వాళ్ళక్క తినడం చూస్తున్నాడు. స్కూల్స్ తెరిచినప్పటి నుంచి నాకు రోజూ ఉండే దినచర్య లో మొదటి భాగం. మా ఆవిడ నన్నే కాదు, పక్కింటి ఆవిడని కూడా లేపే విధంగా కూతురు మీద తన అరుపులను కొనసాగిస్తోంది.

మా ఆవిడ అరుపులనే నేను బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ గా అనుకొంటూ నా పాటలతో స్నానకృత్యాదులను కానిచ్చి కర్తవ్య నిర్వహణ కు బయలుదేరాను.

నేను పని చేస్తోన్న కాంట్రాక్ట్ ఉద్యోగంలో నాలాగే ఎందరో అమెరికాలో పనిచేస్తున్న వాళ్ళు గ్రీన్ కార్డ్ లేదా తరువాత సిటిజన్ అవ్వాలని ఎదురు చూస్తూ ఉంటారు. ఆ లిస్ట్ లో నేనూ ఒకడినే. ఏ ఇద్దరు కొత్తగా పరిచయం అయినా, వాళ్ళ మధ్య జరిగే ముఖ్యమైన సంభాషణలలో ఇదీ ఒకటి ఖచ్చితంగా ఉంటుంది. ఆ ఎదురు చూపులలో నా చూపులకు తగిలిన ఆశాకిరణం మా మేనేజర్ మేరి.

నేను పనిచేసే క్లైంట్ కంపెనీలో మాకు మేనేజర్ ఆవిడ. వయస్సు అరవై పై మాటే!. అదిగో! అక్కడే నా ఆశలు సంధ్యా సమయం లో కిరణాలు లాగా నెమ్మదిగా ప్రకాశించడం మొదలు అయినాయి. సాధరణంగా ఆశలు చిగురిస్తాయి, కాని నాది ఆశాకిరణం కదా!, ప్రకాశించాలి మరి!.

స్కూల్స్ తెరిచారు కాబట్టి మా ఆవిడ పాపను స్కూల్‌లో దింపి తీసుకురావాలి అని ఉన్న ఒక కార్‌ని ఆవిడకు వదిలేసి నేను నడుచుకుంటూ బస్టాప్ కు బయలుదేరాను. నేను బస్టాప్ చేరుకుంటూ ఉండగానే అప్పుడే నా ముందే ఒక బస్సు వెళ్ళిపోయింది. అదేమిటో! రేపు ఒక రెండు నిమిషాలు ముందు రావాలి అని వచ్చినా కూడా అప్పుడే నా ముందే బస్సు వెళ్ళిపోతూంటుంది. దానినే "టైం బాబు టైం" అనుకుంటూ, గబుక్కున ఎవరైనా టైం చెప్తారేమో అని భయపడి చుట్టూ చూశా!. హమ్మయ్య ఎవరూ లేరు!. జంధ్యాల సినిమాలు చూసిన అనుభవం ఎక్కువ మరి!. మళ్ళీ ఇంకో బస్సు కోసం వెయిట్ చేస్తూ దాదాపు అందరూ చేసే పని (ఆ అందరిలో నేనూ ఒకడినే కాబట్టి), నా స్మార్ట్ ఫోన్ తీసి ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూప్ పోస్ట్స్ చూడటం మొదలు పెట్టాను.

చూస్తూ ఉండగానే ఇంతలో బస్సు వచ్చింది. బస్సు ఎక్కి నా ఫేవరెట్ సీట్ కుడి వైపు విండో సీట్‌లో కూర్చున్నాను. మా ఆఫీస్ కు ఈ బస్సు ప్రయాణం 50 నిమిషాలు ఉంటుంది. బస్సుతో పాటు బుర్రలో నా ఆలోచనలు కూడా బయలుదేరాయి. వాట్సాప్‌లో రకరకాల పోస్ట్స్ పెట్టినట్టు నా ఆలోచనలు కూడా రోడ్ ప్రక్కన షాప్స్ లాగ వెనక్కి, బస్సు లా ముందుకు సాగిపోతున్నాయి.

మా ఆఫీస్ స్టాప్ వచ్చింది. నేను బస్సు దిగి, ఆఫీస్ లో నా క్యాబిన్ దగ్గరకు వెళ్ళేటప్పటికే మా టీం అందరూ status మీటింగ్ కు రెడీ అవుతున్నారు. నా ఫ్రెండ్ కం టీమ్మేట్ అయిన పురుషోత్తం గాడు తెగ ఆదుర్దాగా కనపడేసరికి "ఏమైంది రా" అని అడిగాను.

"ఈ రోజు స్టేటస్ కి నా దగ్గర ఎక్కువ ఆప్షన్స్ లేవు" (రోజు ఏదో ఎక్కువ ఆప్షన్స్ ఉన్నట్టు) అని బేల మొహం వేసుకొని చెప్పాడు. వాడు అసలు రోజూ మీటింగ్‌లో ఎలాగోలా పని కానిచ్చేస్తాడు అని నా గట్టి నమ్మకం. ఏమో ! వాడికీ అదే ఫీలింగ్ ఏమో నా మీద!. మాలో "జానీ వాకర్" గాడు బాగా ఎక్కినప్పుడు ఈ విషయం చాలా సార్లు మాట్లాడుకుంటాం!.....అబ్బే..కాదు..కాదు..పోట్లాడుకుంటాం.
మళ్ళీ తెల్లారగానే మామూలే!.

"ఏముంది, మామూలేగా, ఈ రోజు Database గురించి ఎక్కువ సేపు మాట్లాడదాము." అని చెప్తూ నేను కూడా వాళ్ళతో పాటు మీటింగ్ రూం కి బయలుదేరాను.

ఏ మాటకామాటే చెప్పుకోవాలి, మేము మీటింగ్‌లో మాట్లాడ్డం మాట అటు ఉంచితే వర్క్ మాత్రం బ్రహ్మాండంగా చేస్తాము. ఆల్కహాలిజంతో పాటు వర్క్‌హాలిజం కూడా బోలెడు ఉంది.అందుకే మా మేనేజర్ మేరి కి కూడా మా మీద నమ్మకం ఎక్కువే!. (ఆల్కహాలిక్ అని కాదండి బాబు!, వర్క్ హాలిక్ అని) ఆ నమ్మకం తోనే మేరి నా గ్రీన్ కార్డ్ కి హెల్ప్ చెయ్యకపోదా అని అనుకుంటూ ఉండేవాడిని.

ఒక రోజు మా status మీటింగ్ అయిపోయి నా క్యాబిన్ కి వస్తూ మేరి ఆఫీస్ వైపు చూసాను, మేరి మా బిజినెస్ మేనేజర్ డేవిడ్ తో మాట్లాడుతోంది. నేను వచ్చి నా సీట్‌లో కూర్చుంటుండగానే మేరి మెసేజ్ కనపడింది. " కం టు మై ఆఫీస్" అని.
"ఏమిటా.." అనుకుంటూ వెళ్ళాను.

"ఎక్స్క్యూజ్ మి" అని మేరి ఆఫీస్ డోర్ ఓపెన్ చేస్తూ అడిగాను.
"కం ఇన్" అని డేవిడ్ అన్నాడు.

"డేవిడ్ వాంట్స్ టు టేక్ యు యాజ్ ఫుల్ టైం టు అవర్ కంపెని" అని మేరి చెప్పింది.
"ఓహ్ ఓకే" అని చెప్పి ఊరుకున్నాను. ఇదివరకు నేను పని చేసిన కంపెనీలో కూడా ఇలాంటి అవకాశాలు వచ్చి గ్రీన్ కార్డ్ ప్రోసెస్ మధ్యలో ఉండి అవి కుదరలేదు. అక్కడే కుదరలేదు, ఇక్కడ ఇప్పుడు ఫుల్ టైం పొజీషన్ అంటే సిటిజన్ షిప్ కంపల్సరీగా ఉండాలి. మనకి గ్రీన్ కార్డుకే లకాణా లేదు !

"అది ఎలా సాధ్యం, నేను ఇంకా..." అని చెప్పబోతుండగానే, మేరి మధ్యలో ఆపేసి, "మాకు తెలుసు!, ఇప్పుడు నీ ఇమ్మిగ్రేషన్ గురించే మేము మాట్లాడుతున్నాము. డేవిడ్ నీకు లీగల్ గా సిటిజన్ షిప్ తొందరగా రావడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాడు. కుదరని పక్షంలో నిన్ను దత్తత కూడా తీసుకుంటాడట, నీకు అభ్యంతరం లేకపోతే" అని నవ్వుతూ చెప్తూ " ముందు వెళ్ళి కావాల్సిన డాక్యుమెంట్స్ అన్నీ హ్యూమన్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్‌లో సబ్మిట్ చెయ్యి" అని ముగించింది.
నేను ఆశ్చర్యంతో, ఇంకా చెప్పాలి అనే ఏదో తెలియని ఫీలింగ్‌తో డేవిడ్ వైపు చూసాను.

"యెస్ మై బాయ్!. గో ఎహెడ్" అని ధృడంగా చెప్పాడు.

ఏమిటి!, నేను కలలో కూడా ఊహించనిది ఇంత తొందరగా, అదీ ఇలా కూడా సాధ్యమేనా అని అనుకుంటూ హ్యూమన్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్ వైపు అడుగులేస్తూ ఉంటే ఏదో తెలిసిన గొంతు అరుపు వినబడుతోంది. అవును! ఆ గొంతు మా ఆవిడదే! ఇక్కడ ఏమి చేస్తోంది!!!.

ప్రుతిక తిను!, ప్రుతిక తిను! అని మా ఆవిడ అరుపులతో ఒక్కసారిగా చుట్టూ చూశా!.
అది నా బెడ్ రూం. నేను బెడ్ మీద ఉన్నా!. Human Resource Department కి వెళ్ళలేదా!.

ప్చ్.....! 196 సార్లు బహుశా నేను ఒక్కడి నే సిటిజన్ అయి ఉంటాను అనుకుంటూ బాత్రూం లోకి దూరాను !

icore Infotech

- IT Consulting
- Application Development
- IT Training (Class Room & Online)
- Health Information Technology
- Search Engine Optimization

ICORE INFOTECH INC
8726 Town and Country Blvd, Suite 101
Ellicott City, MD 21043
Phone: 301-221-6677 | hr@icoreinfotech.com

Primatech Solutions Inc
Success Comes with Connectivity

Primatech Solutions Inc.
6152 Golden Bell Way, Columbia MD 21045
Phone: (516) 850 8949
www.primatechna.com
Contact: anitha@primatechna.com

Valsatech
Your Software Quality Advocate
WE INNOVATE | WE IMPLEMENT | WE IDEATE
8726 Town and Country Blvd, Suite #202
Ellicott City MD, 21043
Phone: 410-720-2422 | Fax: 443-288-2222
E-mail: info@valsatechcorp.com
http://valsatechcorp.com

CURIE LEARNING
learning with the leader ...
www.curielearning.com

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

3240 Corporate Ct C,
Ellicott City, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
Germantown, MD 20874
Phone : (443) 325-5298

yuva DANCE ACADEMY

- ✓ Bollywood Fusion
- ✓ Kathak Classical
- ✓ Bollywood Zumba
- ✓ Garba

YUVA Dance Academy
3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042
Phone: 410 236 4567 | 571 499 8645
http://www.yuvadanceacademy.com

**Soma Barman**, Realtor
9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922



THE BOB LUCIDO TEAM
of Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.

R2C Solutions Inc.

- ✓ IT Consulting
- ✓ UNIX Administration
- ✓ IT Training
- ✓ Big Data Processing

**R2C Solutions, Inc.**
5010 Bending Sky Way, Ellicott City, MD 21043
Phone: 510-205-7976 | Fax: 443-200-1571
info@r2cinc.com

**Job Guaranteed QA Training**

BvENJ Technologies

- ✓ $500 Only
- ✓ Job Guaranteed
- ✓ QA Training Manual
- ✓ Automation (QTP)
- ✓ Selenium
- ✓ Mobile Testing

**BvenJ Technologies**
Class Room Training in Owings Mills and Ellicott City
Phone: (703) 786-6886
http://www.bvenjtechnologies.com

Chutney
Fine Indian Cuisine

**Chutney Indian Restaurant**
9400 Snowden River Pkwy, Columbia, MD 21045
Ph: 410-381-3600 | Fax: 410-381-1709
http://chutneymd.com

NRI Desi Charms

**DESI CHARMS NRI**
Classifieds and Vendor promotional website
**Phone:** 571-888-1800
**Email:** info@nridesicharms.com
https://www.nridesicharms.com

iiT WORKFORCE
innovative Live Projects | Staffing | Developing

**IIT WorkForce**
5450 McGinnis Village PL #203, Alpharetta, GA 30005
Email: work@iitworkforce.com
Call: +1-408-715-7889
www.iiTworkforce.com

# కోలాహలంగా క్రిస్మస్ వేడుకలు

(TAM - ZION చర్చి సంయుక్త నిర్వహణ)

తెలుగు ప్రజల అభిమతమే తమ మతంగా...సమాజంలో సమానత్వమే ధ్యేయంగా... తెలుగు సంఘాలకు సరికొత్త నిర్వచనం తెలుపుతూ...ఇంతకు మునుపెన్నడూ మేరీలాండ్ చుట్టుపక్కల ఏ తెలుగు సంఘం తలపెట్టని విధంగా TAM సభ్యులు ZION చర్చి వారి స్నేహ సహకారంతో 2016 క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

దాదాపు 300 మంది వరకు పిల్లలు, పెద్దలు పాల్గొన్న ఈ వేడుకల్లో మేరీలాండ్ నలుమూలల నుండి వచ్చిన తెలుగు వారందరికీ "పారడైస్ ఇండియన్ కుజీన్" వేదిక అయ్యింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన TAM అధ్యక్షుడు సుబ్బు శిస్ట అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసి అన్ని మతాల వారిని స్నేహపూర్వక వాతావరణంలో ఒక్క తాటి పైకి తెచ్చే క్రిస్టమస్ పండుగ అంటే తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గొప్ప చేయూత నిచ్చిన ZION చర్చి వారికి తన అభినందనలు తెలియజేశారు. తరువాత ZION చర్చి తరఫున పాల్గొన్న తెలుగు మిత్రులు 'క్రిస్టమస్ కారోల్' గానం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఫాదర్ మార్టిన్ తమ క్రిస్మస్ సందేశం వినిపించి క్రిస్మస్ పండుగ యొక్క గొప్పదనం మరియు విశేషాలు తెలియజేశారు.

పిమ్మట చిన్నారులు ఆట పాటలు, వాద్య ప్రయోగం, నాటికలు ద్వారా అందరినీ అలరించారు. TAM మరియు ZI-ON చర్చి వారు విడివిడిగా చిన్నారులకు, పెద్దలకు క్రిస్మస్ బహుమతులు, 2017 కాలెండరు ఇచ్చారు. తమ కార్యక్రమాల్లో కమ్మటి భోజనానికి పెట్టింది పేరయిన TAM తన పేరు నిలుపుకుంటూ "పారడైస్ ఇండియన్ కుజీన్" వారి సౌజన్యంతో పసందైన వంటకాలు వడ్డించారు.

ఈ కార్యక్రమానికి TAM మరియు ZION సభ్యులే కాక మేరీలాండ్ తెలుగు మిత్రులు ఎందరో పాల్గొని TAM క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన తీరుని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన తెనాలి శాసనసభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యే దేశమేగినా కలిసి ఉండే స్వభావమే తెలుగు వారి విజయానికి పరోక్ష కారణమని తెలిపారు.

చివరిగా TAM అధ్యక్షుడు సుబ్బు శిస్ట ఈ కార్యక్రమ నిర్వహణకు ఎంతో గొప్ప సహకారం అందించిన TAM సభ్యులు, ZION చర్చి సభ్యులకి కృతజ్ఞతలు తెలియజేసి, క్రిస్టమస్ వేడుకలు ప్రతి యేటా ఇలానే ఘనంగా జరుపుకుందామని అభిలాషించారు.




Merry Christmas
TAM


Merry Christmas
TAM






స్వాగతం!
సుస్వాగతం!!


TAM
స్వాగతం!
సుస్వాగతం!!
Telugu Association of Maryland
మేరీలాండ్ తెలుగు సంఘం




Call: 443 620 DECO
SS EVENT DECORS
Affordability | Sensational | Eye-Popping Décor
Balloon, Fabric & Flower Decorations for any Event
BIRTHDAY PARTIES
BABY SHOWERS
KIDS PARTIES
ANNIVERSARIES
WEDDINGS
BRIDAL SHOWERS
RECEPTIONS
COMMUNITY EVENTS
Contact us at : sseventdecors@gmail.com


TRISTAR REALTY, INC.
Everything we touch turns SOLD!
Johnson Kadamkulathil, MD Realtor®
Office: 301-434-4065 | Cell: 202-445-7379
Fax #301-434-4074 | Email: johnson8436@gmail.com
www.go2tristar.com


ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE
ISKCON of BALTIMORE
NEW KULINA GRAM DHAM
200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228
ISKCON BALTIMORE


PerigonSoft
✓ IT Staffing
✓ Software Development
✓ Application Maintenance
✓ QA Testing
✓ Software Re-Engineering
✓ IT Training
PerigonSoft
10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA
Phone: 410-864-8488 | Fax: 866-708-1242
Email: info@perigonsoft.com


BEST BRAINS
ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK
Abacus
Maths
English
G.K
ROCKVILLE
301-744-0000
ELLICOTT CITY
410-698-1700
AS LOW AS $79 per month
GERMANTOWN
301-540-3330
OWINGS MILLS
410-324-3000
https://www.bestbrains.com

# TAM వంటిల్లు

## కాజు కత్లి

- నూకల కొండల్




**కావలసిన పదార్థాలు:**

1 కప్పు జీడిపప్పు (60 గ్రాములు)
అర కప్పు పంచదార (100 గ్రాములు)
5 టీ స్పూన్స్ నీళ్ళు
1 టీ స్పూన్ నెయ్యి

**తయారు చేయు విధానం:**

1. గ్రైండర్‌లో జీడిపప్పు వేసి గ్రైండ్ చెయ్యండి. పేస్ట్ లాగా అవ్వకుండా చూడండి. పౌడర్ లాగా అయ్యేట్లు చూడండి.
2. నాన్ స్టిక్ పాన్‌లో నీటిని ఉంచి అందులో తక్కూ వేడి మీద పంచదార కరిగించండి.
3. పంచదార మొత్తం కరిగే వరకు నీటిని తిప్పండి.
4. పంచదార పాకంలో జీడిపప్పు పౌడర్ వేసి తక్కువ మంటలో ఉంచి తిప్పండి.









5. అలా కలియ తిప్పుతూ గట్టి పేస్ట్ లాగా అయ్యే వరకూ ఉంచండి.
6. నెయ్యి, లేదా వెన్న రాసిన ప్లేట్ మీద ఆ పేస్ట్ ను అప్పడాల కర్రతో వత్తండి. అలా మీకు కావలసిన మందంలో వచ్చే వరకు వత్తండి. అలా వత్తిన తరువాత పూర్తిగా ఆరనివ్వండి
7. ఒక పదునైన కత్తితో మీకు కావలసిన పరిమాణంలో, కావలసిన రూపంలో కోసుకోండి.
8. అలా కట్ చేసిన తర్వాత కత్తికి కొంచెం వెన్న రాసి మీరు కోసిన వాటిని విడదీయండి.












రుచికరమైన "కాజు కత్లీ" సిద్ధం !!

మరొక పసందైన వంటతో మళ్ళీ కలుద్దాం !! అంతవరకూ సెలవు....

.. మీ నూకల కొండల్

# Our Proud Sponsors


RELIS LLC
INFORMATION MANAGEMENT

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

**RELIS LLC Information Management**
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
Phone: 703-635-7779 | Fax: 240-482-8345
Email: contact@relis-llc.com

**K C Accounting & Tax Services**
**Madhavilatha Chintalapati, CPA**
**9372 Paragon Way, Owings Mills MD 21117**
**Ph. (410) 988-7408 | Fax. (410) 558-6393**

KC ACCOUNTING & TAX SERVICES

ITIN - Certified Acceptance Agent

Authorized IRS e-file Provider

Paradigm infotech inc.
Empowering Imagination into Reality

- ✓ Product Engineering
- ✓ Application Engineering
- ✓ Quality Assurance
- ✓ Rural Outsourcing
- ✓ Consulting

**Paradigm Infotech, Inc.**
8830 Stanford Blvd, Suite 312,
Columbia, MD 21045.
**Phone:** 410-872-1008
**Fax**:410-872-9396
http://www.paradigminfotech.com

# Our Proud Sponsors

PACE COMPUTER SOLUTIONS

- ✓ Oracle Applications Consulting
- ✓ SOA/BPM/Integration
- ✓ Enterprise Portal
- ✓ Information Management
- ✓ PeopleSoft Upgrade
- ✓ Health IT

**PACE Computer Solutions, Inc**

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone:** (443) 539-0290
**Fax :** (443) 539-0292
**Email**: info.us@pace-solutionsinc.com

SOFTRAMS

**SOFTRAMS, LLC**
www.softrams.com

- ➢ Portals
- ➢ Data Analytics
- ➢ Big Data Intake & Mining
- ➢ Analytics & App Development
- ➢ SOA & Systems Integration
- ➢ BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

POLAR

- ✓ Strategic Solutions
- ✓ Digital Technologies
- ✓ Business Intelligence
- ✓ Quality Assurance
- ✓ Staff Augmentation
- ✓ BPO Services

**POLAR IT**

6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
Tel: (410)-981-9981
Fax: (410)-540-9909
E-mail: contactus@polarits.com

Estate Home Realty

estatehome.realty@gmail.com
240-200-4009

# (అమెరికా) బిచ్చగాడు



**- రవి కొప్పరపు**

నన్ను చూస్తే అనిపించదు గాని, నేను మహా భోజన ప్రియుడ్ని...ఇంకా చెప్పాలంటే, మీకు గుర్తుంటే, 1988 లో జంధ్యాల సినిమా 'చూపులు కలిసిన శుభవేళ ' లో, బ్రహ్మానందం కుక్క లాగా ఎవరు తింటుంటే వాళ్ళ వంక నోరు చప్పరిస్తూ వుంటాడు... దరిదాపు నేను ఆ కోవలోకి వస్తాను...ముఖ్యంగా, మన అచ్చ తెలుగు వంటకాలంటే పిచ్చి...అసలు ఈ పిచ్చి ఇలా పీక్ లో వుండేది కాదు...అమెరికా నివాసం అలా మార్చేసింది...అగ్రరాజ్యం నాకు ఆకలిరాజ్యంగా మిగిలిపోయింది....పదండి, నా గోడు విందురుగాని...

నేను కాలేజిలో ఉన్నప్పుడే నా కడుపు చాలా పెద్దదని తెలుసుకున్నా...నేను మహరాష్ట్ర లో వున్నప్పుడు (అక్కడే నా కాలేజి) మా మెస్సులో, నాలుగు చపాతీలు, కంచం నిండా రాసులుగా అన్నం, రెండు రకాల కూరలు, పప్పు, పెరుగు ఇచ్చేవారు ఒక మనిషికి....నేను అలాంటివి రెండు కంచాలు తినేవాడిని...అయినా బక్కగానే వుండేవాడిని..

అలా అలవాటైన తిండి యావ, భారతదేశం నుండి బయటకి వస్తే ఎంత ప్రమాదమో అర్థం అయ్యింది...తిండి యావ అనేకంటే, 'రుచి ' అంటేనే కరెక్టు...మీరేమైనా అనుకోండి, మన భారతదేశంలో దొరికే భోజనం ముందు యే దేశ భోజనమైనా తీసికట్టే...ముఖ్యంగా మన దక్షిణ బారతదేశ వంటాకాలలో వుండే రుచి స్వర్గాన్ని తలపించదు? నమ్మరా? ఈ మధ్య (సంవత్సరం ముందు) సైంటిస్టులు అసలు భారతీయ వంటకాలు ఎందుకు అంత రుచిగా ఉంటాయో పరిశోధన చేసారు...(ఆ చేసింది కూడా కాలేజిలో నా జూనియర్, ఇప్పుడు IIT లో ప్రొఫెసర్). వాడు, వాళ్ళ టీం తేల్చింది ఏంటంటే, మన భారతీయ వంటకాల్లో రకరకాల పదార్థాలు వేస్తాం కాబట్టి రుచిగా, ఘుమఘుమలాడుతూ వుంటాయట...మరే ప్రాంతీయ వంటకం అలా వుండదుట ...కొండని తవ్వి ఎలుకని పట్టినట్టు వుంది..నేను వాడితో అన్నా, ఈ మాత్రం చెప్పడానికి నువ్వు IIT వెళ్ళి రీసెర్చ్ చెయ్యక్కర్లేదు, ఏమీ చదువుకోని మా బామ్మ కి కూడా తెలుసు అని...

సరే, అమెరికాలో చదువుకోడానికి అవకాశం వచ్చింది..ఇంక మొదటిసారి అమెరికా ప్రయాణం అంటే ఎలా ఉంటుందో మీకు తెలుసుగా...పప్పులు, ఉప్పులు, బియ్యం, పచ్చళ్ళు, రవ్వ ఒకటేమిటి, అన్నీ నా పెట్టెలో పెట్టేసింది అమ్మ.. నేనేదో అంగారక గ్రహం మీదకి వెళ్తున్నట్లు, అసలు అక్కడ పచ్చి మంచి నీళ్ళు దొరకవన్నట్టు...నేను కూడా బాగా అలాంటి ఫీలింగులోనే వున్నా..మొదటిసారి ఒక మానవుడు చేస్తున్న ఒక గొప్ప సాహసం లాగ..మరి మా ఇంట్లో నుంచి వేరే దేశం లో మొట్టమొదటి సారి అడుగుపెట్టేది నేనే....వెళ్ళే ముందు రాత్రి బొంబాయిలో ఒక మంచి హోటెల్లో భోజనం చేశాము.. మా నాన్న ఎప్పుడూ ఇడ్లీ, వడ సాంబారు, లేదా ప్లేటు భోజనం మాత్రమే తింటూ వుంటారు ఎక్కడికెళ్ళినా... నేను అది చూసి నవ్వుకునేవాడిని...పెద్ద హోటెల్లోకి వచ్చి ఇంకా ఇడ్లి సాంబారా? కాస్త పిజ్జానో, ఏదో తినచ్చుగా. కాని విధి విచిత్రమైనది..ఎక్కడ కొట్టాలో అక్కడ కొడుతుంది...మొదటి దెబ్బ నేను విమానంలో వున్నప్పుడు తగిలింది..

రెండు గంటలు ప్రయాణం చేసిన తరువాత, విమానంలో లంచ్ ఇచ్చారు...నేను పప్పులు, కూరలు ఊహించుకున్నా...ఒక న్యూడుల్స్ లాంటి దాని మీద ఏదో పల్చని, తెల్లని పేస్టు వేసి ఇచ్చారు..ఇంకా బ్రెడ్ లాంటివి ఉన్నాయి.. అది పాస్తా అట..ఇంతకుమునుపెప్పుడు తినలేదు వినలేదు (ఇది 15 ఏళ్ళ క్రితం మాట)...తింటే పరమ చప్పిడి ఆహరం..రుచి పచి లేదు..నా పక్కనున్నతను ఎవరో నా లాగే స్టూడెంటు. అతనికి కూడా అదే ఆహారం..నా వంక చూసి తెల్లమొహం వేసాడు...ఇద్దరు అడుక్కునే వాళ్ళు అన్నం దొరక్క దీన స్థితిలో వున్నట్లున్నాం. చివరికి టమాట ముక్కలు, బ్రెడ్డు తిని, అమ్మ చేసిన చక్కిలాలు కొంచెం తిని ఎలాగోలా గంటలు ప్రయాణం చేసి దిగా..

అమెరికాలో నా జీవనం మొదలైంది..దాంతో పాటే కడుపు మాడటం.. నా రూమ్మేట్సు నేను వండేవాళ్ళం...కొన్ని సార్లు చేసింది తినాలో, తాగలో అర్థం అయ్యేది కాదు...అలా వుండేది మా వంట...బయట వెజిటేరియన్ అంటే పచ్చి కూరగయలు వేసి తినమంటారు...ఏదో పశువుల్ని మేపినట్టు...పోనీ ఇండియన్ రెస్టారెంట్లో తిందామంటే ఖర్చు...అలా నా ఆకలి అలానే వుండిపోయింది...తిని, తినక, నచ్చి నచ్చక ! నా తమ్ముడు ముందే చెప్పాడు, నీకు అమెరికా పడదురా అని...సుష్టుగా భోజనం చేసి ఎంత కాలం అయ్యింది...సరే, నా బాధ తగ్గే అవకాశం వచ్చింది...కాలేజిలో నా క్లాసుమేటుని పెళ్ళి చేసుకున్నా...ఆవిడ తెలుగావిడ కాదు...పోన్లే భారతీయ వంటకాలైనా తినొచ్చనకున్నా..మా ఆవిడ వచ్చిన దగ్గరినుంచి

నా సోషల్ లైఫ్ కూడా పెరిగింది...వేరే ఇండియన్స్ ఇంటికి భోజనానికి పిలిచేవాళ్ళు...ఇదొక అవకాశం..కానీ ఇందులో లొసుగేంటంటే, మా ఆవిడకి తెలిసినవాళ్ళందరు ఉత్తర భారతీయులు.. అన్నీ వాళ్ళ వంటకాలే..అడుక్కొనేవాడికి బిచ్చమెక్కడ దొరికితేనేం?

కానీ, శుద్ధమైన తెలుగు వంటకాలు తినే ప్రాప్తమే కలగలేదు...ఏదో అప్పుడప్పుడు అమెరికాలో గుడికి వెళితే, వాళ్ళు ఇచ్చే పులిహోర, సాంబారన్నమే తిని కడుపునింపుకునేవాడిని..చివరికి ఎలా తయారయ్యానంటే, తినడానికోసమే గుడికివెళ్ళే విధంగా...దేవుడి దర్శనం కూడా లేదు...డైరెక్టుగా పులిహోర అమ్మే చోటుకే వెళ్ళడం, తినడం, వెళ్ళడం...దానిమూలంగా, ఆ వంటగదిలో వున్నవాళ్ళే ఎక్కువ పరిచయం పూజారులకంటే. ఏవండీ, ఒకటి చెప్పండి: ఎప్పుడో ఒకసారి దొరికితే తిన్నామని తృప్తి ఉంటుందా? తృప్తి సంగతి దేవుడెరుగు, ముందు కడుపునిండా తినాలి కదా...చివరికి ఏ స్థాయికి తయారయిందంటే నా పరిస్థితి, మీరు చెప్తే నమ్మరు గాని, కలల్లో కూడా తెలుగు భోజనమే..ఆఫీసులో కూర్చుని తెలుగు వంటకాల వీడియోలు చూడటం...బాగా ఇన్స్పైర్ అయ్యి, ఇంటికి వచ్చి ఆ వంటకాలు చెయ్యడం...మా ఆవిడ తెలుగు లో తిట్లు మరీ నేర్చుకొని తిట్టడం...'చంటబ్బాయ్' సినిమాలో శ్రీలక్ష్మి చేసిన వంటకాలు తిని గుండు హనుమంతురావు ఎలా అయ్యాడో, అలా తయ్యారయ్యేది నా వంట...తినే ప్రాప్తం లేదు, కనీసం చేసుకు తినే నైపుణ్యం కూడా రాలేదు..

అడుక్కోవడం అంటే గుర్తొచ్చింది. మొన్న ఒకసారి మా వీధిలో వుండేవాళ్ళమంతా కలిసి యేదో పార్టీ చేసుకున్నాం...మేము, ఇంకో ఫ్యామిలి తప్ప అందరూ అమెరికన్లే ...ఎవరు వండింది వాళ్ళు తీసుకొచ్చారు..ఇంక అమెరికన్ తిండంటే తెలుసుగా...బర్గర్లు, హాట్ డాగ్స్, అంతా నాన్ వెజ్...ఏవీ రుచి లేనివి... నేను తినలేనివి...అందుకే నా అమెరికన్ ఫ్రెండ్స్ ఎప్పుడైనా భోజనానికి పిలిస్తే, మా ఆవిడచేత బలవంతంగా ఏదో ఒకటి చేసి తీసుకెల్దామంటా, కనీసం అదైనా తినొచ్చని. సరే, పార్టీ అయ్యేసరికి నేను ఏమి తినలేదు...మా ఆవిడ పాస్తానో ఏదో తిని, పిల్లలకి పెట్టి ఊరుకుంది...నేను కాలే కడుపుతో ఇంటికి వచ్చా...కొంచెం సేపటికి మా ఆవిడొచ్చి, ఒక డబ్బా చూపించి "ఇదిగో పలావు, ఆ ఇండియన్ ఫ్యామిలి చేసారు, నీకోసం తీసుకొచ్చా" అంది. అంతే.. నా హృదయంలో ఒక సముద్రం ఉప్పొంగింది...ఆకాశంలో పక్షులు రెపరెపలాడుతూ ఎగిరాయి...బ్యాక్ గ్రౌండ్ లో 'అన్వేషణ ' సినిమా లో ఇళయరాజ పాట "కీరవాణి" మోగుతోంది...వణికే చేతులతో ఆ డబ్బా తీసుకొని, కొంచెం నోట్లో వేసుకున్నా...పరవాలేదు...తినచ్చు...కారం లేదుగాని, పచ్చి మిర్చి తాలింపు వేసి బాగుచెయ్యచ్చు...ఇంతలో ఒక కారుమేఘం కమ్ముకుంది.."ఇంత తక్కువ తెచ్చావేం?" అనడిగా.."అది ఒక మనిషికి సరిపోయేది...నీకు ఇంకా కావాలంటే ఉంది కాని, వాళ్ళని మళ్ళీ అడిగితే బాగోదు. వాళ్ళు ఏదో పార్టీకని తెచ్చారు" అంది మా ఆవిడ---

నేను తరువాత ఏంచేసానో మీకు నిజంగా తెలుసుకోవాలని ఉందా? లేదా మీరు ఇప్పటికే ఊహించారా? ఊహలెందుకు? నేనే చెప్తా. మా ఇంట్లోనుంచి ఒక డబ్బా తీసుకొని బయలుదేరా వాళ్ళ ఇంటికి.. చేతిలో డబ్బా పట్టుకొని, కాలింగ్ బెల్ నొక్కా. వాళ్ళు తలుపు తెరవగానే, అస్సలు సిగ్గులేకుండా "కొంచెం పలావు ఇస్తారండి?" అనడిగా డబ్బా చూపిస్తూ. ఆ టైములో ఎవరైనా ఫొటో తీసుంటే, అమెరికాలో బిచ్చగాళ్ళు ఎలా ఉంటారో తెలిసేది..ఎందుకంటే, నేను ఏదో మాసిపోయిన షర్టు వేసుకొని, నలిగిపోయిన ప్యాంటు వేసుకొని, డబ్బా చేతిలో పట్టుకొని, ఒక ఇంటి గుమ్మం ముందు అన్నం అడుక్కుంటున్నా..ఇంతకంటే జీవితంలో సాధించాల్సిన గొప్ప విషయం ఏముంది?
నా అవస్థ చూసి నా తమ్ముడు నన్ను ఇండియా వచ్చేయమన్నాడు. పుండు మీద కారం చల్లినట్లు వాడు ఇండియాలో కూర్చుని ఏమేం తింటున్నాడో ఫొటో తీసి మరీ పంపిస్తాడు. నేను రాలేను..నేను చేసే పనికి ఇక్కడే గుర్తింపు...పైగా ఇప్పుడు పిల్లలు కూడా ఉన్నారు.. సరే, అమ్మ అంది తను కొన్ని నెలలు నా దగ్గర ఉంటాను అని..ఎగిరి గంతేశా...ఇంతకు ముందు కూడా వచ్చింది చాలాసార్లు...ఏదో సోమాలియాలో కరువు ప్రాంతం నుండి వచ్చినవాడిలా తిన్నా.. కాని అమ్మ వెళ్ళిపోయిన తరువాత బిచ్చగాడి జీవితమే మళ్ళీ...

(ఇది చదివిన తరువాత, మీకు జాలి కలిగితే, కాస్త నన్ను తలుచుకొని, మీ అదృష్టానికి ఆనందపడి, కడుపునిండా తెలుగు వంటకాలను తినండి)

# నల్లధనం తెల్లబోయిందా?

కోడి కూతతో....కొత్త రోజు తెల్లారుతుంది....
మోడి కూతతో....పాత నోటు తెల్లారిపోయింది...

ఎదురుచూశాం కటకటాల ముందు బారులుతీరే నల్ల కుబేరుల కోసం...
ఎదురుగా చూస్తున్నాం...ATM వరసల్లో సామాన్యుల కోపం...

కంచికి చేరని కథలు అవినీతిపరుల ప్రయోగాలు..
ఎప్పటికి మారును బీదల యోగాలు...

ఆహా ఓహో అన్న సెలెబ్రిటీల ట్వీట్లు...
తెలుసునా వారికి జన సామాన్యపు పాట్లు...

చిన్న నోటు పోయి పెద్ద నోటు వచ్చె డాం డాం డాం...
చిన్న వెతలు పోయి పెద్ద వాతలు తేలె రాం రాం రాం...

చిల్లర లేక చిందర వందర చిన్న వ్యాపారులు....
చిల్లర తో కొట్టి పబ్బం గడుపుకుంటున్న పెద్ద వ్యూహకారులు...

దొంగలు కూడా దోచుకోవడానికి డబ్బు లేని పరిస్థితికి మెచ్చుకోవాలా...
కొత్త నోట్ల కట్టలు దాచుకోవడానికి పాట్లు పడే వారి స్థితికి నొచ్చుకోవాలా...

కొత్త సంవత్సరపు ఆశల చూపులు హస్తిన వైపు...
ఇకనైనా మారునా సామాన్యుడి హస్త రేఖల రూపు...

ధనికుల భాగ్యం 'జన్ ధన్' పాలు...
అభాగ్యుడి చెవిలో ఎప్పటిలాగే పూలు...


అవినీతి రహిత భారత దేశం...అప్పుడే తిప్పేది సామాన్యుడు మీసం
అప్పటివరకూ ఈ బాధలు సశేషం...అంతకు మించి లేదు విశేషం...

- చెరుకూరి రాజశేఖర్

# TAM Patrika CROSSWORD
# January 2017

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the rights to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**




**ACROSS:**

1. DESIRE (4)
3. One of germany's luxury automobile (3)
5. Sweet ring (5)
9. Legal action against (3)
10. Trial (4)
12. Systematic list (7)
13. Not much (4)
14. One of the famous temples in maryland (4)
15. This can protect us from rain or shine (8)

**DOWN:**

1. Awe (6)
2. Bharat (5)
4. New State in India (9)
6. Baltimore's American professional baseball team (7)
7. Extremely (5)
8. Behave toward (5)
9. Standardized test in USA for college admissions (3)
11. X is father of my brother's sister. What am I for X? (3)

# EXECUTIVE COMMITTEE - CHAIRS



**Rajasekhar Cherukuri**
TAM Patrika



**Rakesh Madhav**
Cultural



**Bhagath Yarlagadda**
Food Committee



**Sombabu Mullapudi**
Membership Promotion



**Vamshi Reddy Ingu**
Public Relations



**Kalyani Sunki Reddy**
Event Management



**Kotla Thippareddy**
Sports



**Kiran Talluri**
Election



**Swathi Ranga**
Decoration/Stage



**Prasad Cherekar**
Social Media



**Madhavi Kaipa**
Financial Audit



**Shyamala Tirunagari**
Hospitality



**Sujatha Srinivas**
Holiday Camps



**Janaki Bhogineni**
Immigration



**Apparao Pathuri**
Education/Telugu



**Smitha Bodepudi**
Volunteering Services



**Harish Kukatla**
Team Square/Emergency



**Raj Reddy Yaramala**
By-laws



**Kiran Kumar Chandra**
Technology/Web



**Srinadh Kandru**
Facility Services



**Kondal Nookala**
Community Services



**Srinivas Yalamanchili**
Transportation Services



**Vijay Aluru**
Awards Committee



**Vasavi Kaza**
Business Networking



**Udaya Mugada**
Publicity / Marketing

# EXECUTIVE COMMITTEE

### TAM Patrika
Naga Prasad Ganapaneni - Co-chair

### Cultural
Anu Oruganti - Co-chair

### Food
Jitendra Chivukula - Co-chair

### Membership Promotion
Siva Vasireddy - Co-chair

### Public Relations
Srinivas Raju Rudraraju – Co-chair

### Event Management
Sainath Bandari - Co-chair

### Sports
Mrudula Mallina – Co-chair

Ramakrishna Gangavarapu - Co-chair

Ramarao Tulluri - Co-chair

### Election
Srinivas Pigilam - Co-chair

### Decoration/Stage
Srujana Nadella - Co-chair

### Immigration
Prasad Cherekar - Co-chair

### Education/Telugu promotion
Swathi Kuditipudi – Co-chair

### Volunteering Services
Chandra Chilamakurthy – Co-chair

Harsha Peramaneni – Co-chair

Ram Sista - Co-chair

### Community Services
Bharath Vatti - Co-chair

### Facility Services
Kishore Korrapati - Co-chair

### Transportation Services
Vasu Putta - Co-chair

### Awards Committee
Shafi  Syed- Co-chair

# రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము (http://www.tamaryland.org/tam-patrika-details.html).

ఇక నుంచి TAM పత్రికను ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ ముందుకు తీసుకు రావాలని నిశ్చయించాము. దీనికి మీ అందరి సహకారం మేము కోరుకుంటున్నాము. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్ము వెన్నంటి ప్రొత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవి, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రొత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరే ఇతర online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org

TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

## తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్